www.aakshitha.com
People's voice
# ఆక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY



AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

BHUVI Alkaline Water
Extra Hydrating than other water
Restores Ph balance in the body
Help's reduce signs of aging
increases Energy levels.
For Franchise Contact :
Cell : 9440469321 | 9010879980
6281201142 | 9959623321



epaper.aakshitha.com
akshithanews akshithatelugudaily
శుక్రవారం 23, మే 2025 | సంపుటి : 15 సంచిక : 205 | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00
Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra | చీఫ్ ఎడిటర్ : యం.దాస్


## ప్రభుత్వ పథకాలకు
# చేయూతనివ్వండి

- రాజీవ్ యువ వికాసానికి రుణాలు అందించాలి
- యువతను స్వయం ఉపాధి రంగాల్లో ప్రోత్సహించాలి
- బ్యాంకర్ల సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

వివరాలు 4లో..

రాజీవ్ యువ వికాసం పథకం కింద జూన్ 2వ తేదీన ఐదు లక్షల మంది యువతకు మంజూరు పత్రాలు పంపిణీ చేయనున్న లక్ష్యాన్ని సమయానికి సాధించేందుకు బ్యాంకర్ల సహకారం అవసరమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సూచించారు. హైదరాబాదులో నిర్వహించిన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమితి సమావేశంలో ఆయన మాట్లాడారు.



# ఆక్రోశం కాదు రౌద్ర రూపం



- పాక్‌ను మోకాళ్లపై కూర్చోబెట్టాం
- ఉగ్రదాడికి 22 నిమిషాల్లోనే బదులు
- సింధూరం తుడిచినోళ్ళకు సింధూర్ తోనే జవాబు
- ఉగ్రవాదులను ఉసిగొల్పితే ఇలానే తీర్పు
- పాక్‌కు ప్రధాని మోడీ హెచ్చరిక



వివరాలు 2లో..

మన మహిళల సిందూరాన్ని తుడిచిన వాళ్లను మట్టిలో కలిపేశామని ప్రధాని మోడీ అన్నారు. మన భద్రతా బలగాలు పాకిస్థాన్‌ను మోకాళ్లపై కూర్చోబెట్టాయని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ఏప్రిల్ 22న జరిగిన ఉగ్రదాడికి 22 నిమిషాల్లో బదులిచ్చాయని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ ను ఉద్దేశించి ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. ఆపరేషన్ సిందూర్‌లో ఉగ్రవాదుల ఏరివేతకు త్రివిధ దళాలకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చామని, ఈ ఆపరేషన్ విజయవంతం కావడంతో దేశ ప్రజలంతా గర్విస్తున్నారని అన్నారు. రాజస్థాన్‌లో పర్యటిస్తున్న సందర్భంగా బికనీర్‌లో ఏర్పాటు చేసిన సభలో పహల్గామ్ గురించి మాట్లాడుతూ.. ఉద్వేగపూరితంగా ప్రసంగం చేశారు.

## అభివృద్ధికి కట్టుబడి
# ఉన్నాం...

- బిజెపి చేస్తున్న అభివృద్ధి కళ్లకు కనబడుతోంది
- కరీంనగర్ రైల్వే స్టేషన్ అభివృద్ధి ఇందుకు నిదర్శనం
- అమృత్ భారత్ పథకం కింద స్టేషన్ ఆధునీకరణ
- ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న బండి సంజయ్

వార్త 2లో



## తాను ఎంపిగా ఉన్నప్పుడు స్టేషన్
# అభివృద్ధికి పట్టుబట్టా

- నేటికి అది సాకారమయ్యిందన్న మంత్రి పొన్నం
- తిరుపతికి రోజూ రైలు సర్వీస్ నడపాలని వినతి

వార్త 2లో



## తెలంగాణలో
# ప్రగతి పరుగులు

- ప్రభుత్వం సహకరిస్తే..మరింత త్వరగా పూర్తి
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి
- బేగంపేట అంతర్జాతీయ విమానాశ్రయంగా ఉందన్న కోమటిరెడ్డి



వార్త 2లో





## కాళేశ్వరంను బాంబులు
# పెట్టి పేల్చారేమో

- కాంగ్రెస్, బీజేపీ దొంగలే మేడిగడ్డ దగ్గర బాంబు పెట్టారేమో
- కేసీఆర్ పేరు లేకుండా చేసేందుకే కుట్రలు
- వరంగల్ సభ విజయవంతం కాగానే నోటీసుల డ్రామాలు
- అందాల పోటీలతో దుబారా ఖర్చులు
- సిఎం రేవంత్, భట్టి మధ్యనా ఈ అందాల పోటీలు
- పార్టీ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ విమర్శలు

వార్త 2లో



వార్త 4లో

## అభివృద్ధిలో భాగమే
# రైల్వేల ఆధునీకరణ

# తాను ఎంపిగా ఉన్నప్పుడు స్టేషన్ అభివృద్ధికి పట్టుబట్టా

### నేటికి అది సాకారమయ్యిందన్న మంత్రి పొన్నం

### తిరుపతికి రోజూ రైలు సర్వీస్ నడపాలని వినతి

**కరీంనగర్, అక్షిత ప్రతినిధి :**

తాను కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నప్పుడు ఆనాటి రైల్వే శాఖ మంత్రి మమతా బెనర్జీ ఉన్నప్పుడు కరీంనగర్ ఈ స్టేషన్ ను మార్పు చేయడం జరిగిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా దేశంలో 103 స్టేషన్ లలో తెలంగాణ నుండి కరీంనగర్, వరంగల్, బేగంపేట రైల్వే స్టేషన్ లను పునరాభివృద్ధి చేసి ప్రారంభం చేసుకున్నందుకు అభినందనలు తెలిపారు. అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా పునరాభివృద్ధి చెందిన కరీంనగర్ రైల్వే స్టేషన్ ను వర్చువల్‌గా ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రయాణికుల సౌకర్యం కోసం అధునాతన సౌకర్యాలతో పునరభివృద్ధి చేసుకొని ప్రారంభం చేసుకున్నామని, 1267, 1268 నంబర్ ట్రైన్ కరీంనగర్ నుంచి తిరుపతి, తిరుపతి నుంచి కరీంనగర్ వెళ్ళే రైలు వారానికి రెండు రోజులు నడుస్తుంది దానిని ప్రతిరోజూ లేదా వారానికి నాలుగు రోజులు నడిచేలా చేయాలని కేంద్ర మంత్రి బండి సంజయ్, రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ను పొన్నం కోరారు. తిరుపతి రైలుకు ప్రయాణికుల రద్దీ బాగుండడంతో నిత్యం వెళ్లేలా చేస్తే చాలా బాగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. రైల్వే స్టేషన్ లో ఫర్టిలైజర్ లోడింగ్, అన్ లోడింగ్ హమాలీ సమస్యలను తొలగించామన్నారు. కరీంనగర్ నుంచి ముంబయి, షిర్డీలకు రైలు ప్రారంభిస్తే అందరికీ ఉపయోగపడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎమ్మెల్సీలు అంజిరెడ్డి, మల్కా కొమురయ్య పాల్గొన్నారు. కరీంనగర్ నుండి తిరుపతి వెళ్ళే వీక్లీ ఎక్స్ ప్రెస్ రైలును ప్రతిరోజు నడిచేలా మార్చాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కు మంత్రి పొన్నం ప్రభాకర్ వినతిపత్రం సమర్పించారు.

# కాళేశ్వరంను బాంబులు పెట్టి పేల్చారేమో

### కాంగ్రెస్, బీజేపీ దొంగలే మేడిగడ్డ దగ్గర బాంబు పెట్టారేమో

### కేసీఆర్ పేరు లేకుండా చేసేందుకే కుట్రలు

### వరంగల్ సభ విజయవంతం కాగానే నోటీసుల డ్రామాలు

### అందాల పోటీలతో దుబారా ఖర్చులు

### సిఎం రేవంత్, భట్టి మధ్యనా ఈ అందాల పోటీలు

### పార్టీ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ విమర్శలు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

కాళేశ్వరం విషయంలో నిజం నిలకడగా తేలుతుందని, ఒక బ్యారేజీలో రెండు పగుళ్లు వస్తే ఏదో అయినట్లు చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మరోమారు మండిపడ్డారు. ఈ కాంగ్రెస్, బీజేపీ దొంగలే మేడిగడ్డ దగ్గర బాంబు పెట్టి పేల్చేశారని నా అనుమానం అంటూ అసహనం వ్యక్తం చేశారు. పాలమూరులాగే కాళేశ్వరంలోనూ నిజం తెలుస్తుంది. చిల్లిగవ్వ పుట్టడం లేదంటూనే అందాల పోటీలు పెడుతున్నారు. రాష్ట్రం దివాళా తీసిందంటూనే దుబారా ఖర్చులు చేస్తున్నరు. వరంగల్ మహాసభ విజయవంతం కాగానే నోటీసుల డ్రామా మొదలుపెట్టారని మండిపడ్డారు. కాళేశ్వరం ఒక ఇంజినీరింగ్ మార్వెల్ అని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తానంటూ.. బీఆర్ఎస్ హయాంలో కట్టిన అద్భుత కట్టడాలను అందగత్తెలకు చూపించారు. లక్షన్నర కోట్లు అప్పు చేసి రాష్ట్రంలో చేసిన అభివృద్ధి ఎక్కడ అని ప్రశ్నించారు. అందాల పోటీలు రేవంత్ రెడ్డికి, భట్టి విక్రమార్కకు మధ్య జరుగుతున్నట్టు ఉన్నాయి. మిస్ వరల్డ్ బ్యానర్ల మీద రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క, జూపల్లి కృష్ణారావు ఫొటోలు చూశా.. వారిలో ఎవరు మిస్ వరల్డ్ పోటీదారులో అర్థం కాలేదంటూ ఎద్దేవా చేశారు. చార్మినార్ అగ్నిప్రమాదంపై రేవంత్ రెడ్డికి రివ్యూచేసే సమయం లేదా? అని ప్రశ్నించారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో నిర్మల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..కష్టంలో ఉన్న తల్లిలాంటి పార్టీని నమ్ముకొని ఉండే వారే నిజమైన కార్యకర్తలని కేటీఆర్ అన్నారు. అవకాశవాదులే సిగ్గులేకుండా పార్టీ మారుతారని విమర్శించారు. పార్టీ నుంచి పారిపోయిన వారి పేర్లు తీసుకొని వారిని పెద్దోళ్లను చేయొద్దన్నారు. పార్టీ కోసం కొట్లాడేవారికే అధిక ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. కాంగ్రెస్ కార్యకర్తలే రేవంత్ పాలనపై మండిపడుతున్నారని, ఇదేం పాలన అంటూ ఆ పార్టీ నాయకులే నిలదీస్తున్నారన్నారు. 'రాష్ట్రంలో కమీషన్ల పాలన కొనసాగుతున్నది. కమీషన్ల పనిలో కాంగ్రెస్ నేతలు బిజీగా ఉన్నారు. 30 శాతం కమీషన్ లేనిదే ఫైళ్లు కదులుతలేవు. తమ ప్రభుత్వంలో ఫైల్‌లు కదలాలి అంటే మంత్రుల చెయ్యి తడపాల్సిందేనని కొండా సురేఖ చెప్పారు. మా ప్రభుత్వంలో మంత్రులు 30 శాతం కమిషన్ తీసుకుంటున్నారు ఇంకొక కాంగ్రెస్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి చెప్పారు. ఈ కమిషన్ల నుంచి దృష్టి మరల్చేందుకే కాళేశ్వరం కమిషన్ అంటూ విమర్శలు గుప్పించారు. రెండు లక్షల రుణమాఫీ ఎంతమందికి చేశారు?. రూ.50 వేల కోట్ల రుణమాఫీ చేస్తామని చెప్పి.. రూ.12 వేల కోట్ల రుణమాఫీ మాత్రమే చేశారు. రుణమాఫీ ఇచ్చింది పావు వంతే. రాష్ట్రంలో 500 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. రైతులను పట్టించుకునే పరిస్థితి రాష్ట్రంలో లేదు. బీఆర్ఎస్ హయాంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశాం. ప్లలెలు, పట్టణాలు అభివృద్ధి పథంలో దూసుకుపోయాయి. బీఆర్ఎస్ హయాంలో రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికి లబ్ధి జరిగింది. కుర్చీని కాపాడుకోవడానికి రెవంత్ రెడ్డి ఢిల్లీకి మూటలు మోస్తున్నారు. రైతుల ఖాతాల్లో రైతు బంధు పైసలు పడ్తలేవు.. కానీ ఢిల్లీలో రాహుల్ గాంధీ ఖాతాలో మాత్రం నెల నెలా టకీ టకీమని పడుతున్నాయ్. కాంగ్రెస్, బీజేపీ ఇద్దరూ దొంగలే.. ఇద్దరినీ నమ్మొద్దు. అప్రమత్తంగా ఉండి.. ఇద్దరినీ ఎండగట్టాలి. తెలంగాణకు గుండె ధైర్యమైన గులాబీ జెండాను మల్లొక్కసారి మనమే ఎగురవేయాలి. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ తగిన బుద్ధి చెప్పాలి. ఎవరికి టికెట్ వచ్చినా ప్రతీ కార్యకర్త తనకే అవకాశం వచ్చినట్టుగా కొట్లాడాలి. మళ్లీ నిర్మల్ జిల్లాలో గులాబీ జెండా ఎగిరేవరకు పోరాడుదామని కేటీఆర్ అన్నారు.

# ప్రభుత్వ పథకాలకు చేయూతనివ్వండి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

రాజీవ్ యువ వికాసం పథకం కింద జూన్ 2వ తేదీన ఐదు లక్షల మంది యువతకు మంజూరు పత్రాలు పంపిణీ చేయనున్న లక్ష్యాన్ని సమయానికి సాధించేందుకు బ్యాంకర్ల సహకారం అవసరమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సూచించారు. హైదరాబాదులో నిర్వహించిన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమితి సమావేశంలో ఆయన మాట్లాడారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి రుణ ప్రణాళిక లక్ష్యాలను చేరుకోవడం ముఖ్యమని అన్నారు. బ్యాంకింగ్ వ్యవస్థ ఆరోగ్యంగా ఉన్నప్పుడు మాత్రమే సమాజం, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. ఐదు లక్షల యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రూ.6,250 కోట్లు సబ్సిడీతో ఈ పథకం అమలు చేస్తున్నట్టు తెలిపారు. యువతను ఉత్పత్తి రంగంలోకి తీసుకువచ్చి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు తోడ్పడేలా పథకం రూపొందించామని తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకం సజావుగా అమలవడానికి రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక నోడల్ అధికారి నియమించి సమన్వయం చేయాలని, పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. ప్రజా ప్రభుత్వం వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత ఇచ్చి, ప్రత్యేకంగా ఉద్యానవన పంటలకు ప్రోత్సాహకాలు అందిస్తోందని, ఆయిల్ ఫామ్ సాగును పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నట్టు పేర్కొన్నారు. రైతు రుణమాఫీకి రూ.21 వేల కోట్లను బ్యాంకుల్లో జమ చేసి రైతులకు పెట్టుబడి సాయం అందిస్తున్నట్టు తెలిపారు. అలాగే రైతు బీమా ప్రీమియం డబ్బులు ప్రభుత్వం కట్టుతుందని తెలిపారు. ఉపయోగించాలని ప్రణాళిక చేస్తున్నట్టు తెలిపారు.

# ఆక్రోశం కాదు రౌద్ర రూపం

### పాక్‌ను మోకాళ్లపై కూర్చోబెట్టాం

### ఉగ్రదాడికి 22 నిమిషాల్లోనే బదులు

### సింధూరం తుడిచినోళ్ళకు సింధూర్ తోనే జవాబు

### ఉగ్రవాదులను ఉసిగొల్పితే ఇలానే తీర్పు

### పాక్‌కు ప్రధాని మోడీ హెచ్చరిక



**జయపుర, అక్షిత ప్రతినిధి :**

మన మహిళల సిందూరాన్ని తుడిచిన వాళ్లను మట్టిలో కలిపేశామని ప్రధాని మోడీ అన్నారు. మన భద్రతా బలగాలు పాకిస్థాన్‌ను మోకాళ్లపై కూర్చోబెట్టాయని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. ఏప్రిల్ 22న జరిగిన ఉగ్రదాడికి 22 నిమిషాల్లో బదులిచ్చాయని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ ను ఉద్దేశించి ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. ఆపరేషన్ సిందూర్‌లో ఉగ్రవాదుల ఏరివేతకు త్రివిధ దళాలకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చామని, ఈ ఆపరేషన్ విజయవంతం కావడంతో దేశ ప్రజలంతా గర్విస్తున్నారని అన్నారు. రాజస్థాన్‌లో పర్యటిస్తున్న సందర్భంగా బికనీర్‌లో ఏర్పాటు చేసిన సభలో పహల్గామ్ గురించి మాట్లాడుతూ.. ఉద్వేగపూరితంగా ప్రపంగం చేశారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా ఉగ్రవాదులను అంతం చేశామని తెలిపారు. కేంద్రం త్రివిధ దళాలకు పూర్తి స్వచ్ఛ ఇచ్చిందని గుర్తుచేశారు. మన దళాలు చక్ర వ్యూహాలు పన్ని శత్రువులను ఉక్కిరిబిక్కిరి చేశాయని తెలిపారు. ఏప్రిల్ 22న జరిగిన పహల్గామ్ ఉగ్ర దాడికి జవాబుగా 22 నిమిషాల్లోనే ఆపరేషన్ సిందూర్ ద్వారా ఉగ్రవాదుల్ని మట్టుబెట్టినట్లు చెప్పారు. భారత్‌లో రక్తపుటేర్లు పారించిన వాళ్లను ముక్కలు.. ముక్కలు చేసినట్లు మోడీ పేర్కొన్నారు. మే 7న చేపట్టిన ఆపరేషన్ సిందూర్ ద్వారా జైష్-ఎ-మొహమ్మద్, లష్కరే-ఎ-తోయిబా మరియు హిజ్బుల్ ముజాహిదీన్ వంటి ఉగ్రవాద గ్రూపులతో అనుబంధంగా ఉన్న దాదాపు 100 మంది ఉగ్రవాదులు హతమయ్యారని తెలిపారు. ఉగ్రవాదంపై పోరాటానికి భారతదేశం ఐక్యంగా ఉందని చెప్పారు. పహల్గామ్ ఉగ్రవాద దాడి 140 కోట్ల మంది భారతీయులను కదిలించిందన్నారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా ఉగ్రవాదుల గుండెపై దాడి చేశామన్నారు. సైన్యానికి పూర్తి స్వేచ్ఛ నివ్వడంతోనే ఇదంతా జరిగిందని మోడీ చెప్పుకొచ్చారు. ఏప్రిల్ 22న పహల్గామ్‌లో ఉగ్రవాదులు.. అమాయకులను లక్ష్యంగా చేసుకున్నారని.. మతం ఆధారంగా వేరు చేసి.. మహిళల నుదిటిపై ఉన్న సిందూరాన్ని తుడిచేశారని.. దానికి ప్రతీకారంగానే మన దళాలు వాళ్లను మట్టిలో పాతిపెట్టేశారన్నారు. 140 కోట్ల మంది భారతీయుల హృదయాలను గాయపరిచారు.. అందుకే వాళ్లను ముక్కలు.. ముక్కలు చేశామని వెల్లడించారు. కేవలం 22 నిమిషాల్లోనే ఉగ్రవాదుల శిబిరాలు నాశనం అయినట్లు చెప్పారు. త్రివిధ దళాల దెబ్బకు పాకిస్థాన్ వెనక్కి తగ్గిందని తెలిపారు. ఇక అణు బాంబుల భయానికి భారతదేశం వెనుకాడదని మరోసారి మోడీ స్పష్టం చేశారు. 'సిందూరం భగ్గుమంటే దాని ఫలితం ఎలా ఉంటుందో అందరూ చూశారు. ఏప్రిల్ 22న ఉగ్రదాడికి ప్రతిగా 22 నిమిషాల్లో ఉగ్రస్థావరాలను ధ్వంసం చేశాం. ఉగ్రమూకలను మట్టిలో కలిపేశాం. నా సిరల్లో రక్తం కాదు సిందూరం ప్రవహిస్తోంది. పాక్‌లోని రహీమ్ యార్ ఖాన్ ఎయిర్‌బేస్ ఐసీయూలో ఉంది. అణబెదిరింపులకు భారత్ ఇక ఏమాత్రం భయపడదు. పాక్‌తో ఎలాంటి వాణిజ్యం, చర్చలు ఉండవు. చర్చల మాట అంటూ వస్తే.. అది పాక్ ఆక్రమిత కశ్మీర్ గురించే. ఉగ్రదాడి జరిగితే.. పాక్ ఆర్మీ, ఆర్థికవ్యవస్థ భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని మనం స్పష్టంచేశాం. మన దేశానికి న్యాయంగా చెందాల్సిన నీరు ఇక పాక్‌కు ప్రవహించదు. భారత ప్రజల జోలికివస్తే.. గట్టి గుణపాఠం తప్పదు' అని గట్టి హెచ్చరికలు చేశారు. భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చేందుకు మౌలిక సదుపాయాల కల్పన కోసం భారీ కృషి జరుగుతోంది. ఈ దిశగా గత 11 ఏళ్లుగా అవిశ్రాంతంగా పనిచేశాం. భారత రైలు నెట్‌వర్క్ ఆధునికీకరిస్తున్నాం. వేగం, పురోగతికి వందే భారత్, అమృత్ భారత్, నమో భారత్ రైళ్లు ప్రతీకలు అంటూ కేంద్ర ప్రభుత్వం చేపడుతోన్న అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రస్తావించారు. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద పునర్నిర్మించిన దేశ్‌నోక్ స్టేషన్‌ను ప్రారంభించారు. అలాగే బికనేర్-ముంబయి ఎక్స్‌ప్రెస్ రైలుకు జెండా ఊపారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించారు. అలాగే దేశ్‌నోక్‌లోని కర్ణిమాత ఆలయంలో పూజలు చేశారు. ఇక అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా 18 రాష్ట్రాల్లో అత్యాధునికంగా తీర్చిదిద్దిన 103 అమృత్ భారత్ స్టేషన్లను రాజస్థాన్ నుంచి వర్చువల్‌గా మోడీ ప్రారంభించారు. కొత్త స్టేషన్లను జాతికి అంకితమిచ్చారు. ఇందులో తెలంగాణలోని బేగంపేట, కరీంనగర్, వరంగల్ రైల్వేస్టేషన్లు ఉన్నాయి. ఏపీలోని సూళ్లూరుపేట అమృత్ భారత్ స్టేషన్‌ను కూడా ప్రారంభించారు. యూపీలో 19, గుజరాత్‌లో 18, మహారాష్ట్రలో 15, రాజస్థాన్‌లో 8 అమృత్ భారత్ స్టేషన్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్, కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్, రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ పాల్గొన్నారు. అంతకుముందు బికనీర్‌లోని కర్ణిమాత ఆలయాన్ని ఆయన సందర్శించారు. అమ్మవారికి ప్రధాని మోదీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మ వారి తీర్థ ప్రసాదాలను ఆలయ పూజారులు.. ప్రధాని మోదీకి అందజేశారు. అనంతరం బికనీర్ ఎయిర్ బేస్‌ను మోదీ సందర్శించారు. మరోవైపు బికనీర్ సమీపంలో పాలనా గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. ఆపరేషన్ సిందూర్ అనంతరం తొలిసారిగా ప్రధాని మోదీ రాజస్థాన్‌లో పర్యటించారు. పహల్గాం ఉగ్రదాడి జరిగిన సరిగ్గా నెల రోజులకు ప్రధాని మోదీ రాజస్థాన్‌లోని బికనీర్ ఎయిర్ బేస్‌ను సందర్శించడం గమనార్హం.

# అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం...

### బిజెపి చేస్తున్న అభివృద్ధి కళ్లకు కనబడుతోంది

### కరీంనగర్ రైల్వే స్టేషన్ అభివృద్ధి ఇందుకు నిదర్శనం

### అమృత్ భారత్ పథకం కింద స్టేషన్ ఆధునీకరణ

### ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న బండి సంజయ్

**కరీంగనర్, అక్షిత ప్రతినిధి :**



గతంలో బీఆర్ఎస్ సహా కొన్ని పార్టీల నాయకులు రైల్వే అభివృద్ధిపై కేవలం లేఖలు రాసి బాధ్యతను దులుపుకున్నారని, కానీ అలా కాకుండా తాము అభివృద్ధికి కట్టుబడి పనిచేశామని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. ఇప్పుడు అభివృద్ధి కనిపిస్తున్న తరవాత కూడా ఇదంతా తమ వల్లే జరిగిందని ప్రచారం చేసుకుంటున్నారని మండిపడ్డారు. మాటలకే పరిమితమవ్వకుండా వాస్తవిక ఫలితాలు చూపాలన్నది ప్రధాన విషయం. బుల్లెట్ దిగిందా? లేదా? అనేది ప్రజలే తేల్చాలని బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. అమృత్ భారత్ పథకం కింద ఆధునీకరించిన కరీంనగర్ రైల్వే స్టేషన్ ప్రారంభ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గతంలో ఎవరి పాలనలో అభివృద్ధి జరిగిందో కరీంనగర్ స్టేషన్ మార్పే నిదర్శనమన్నారు. అలాగే, జమ్మికుంట రైల్వే స్టేషన్‌ను కూడా అమృత్ భారత్ పథకంలో చేర్చేందుకు ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. 61 కిలోమీటర్ల మేర ఈ లైన్ నిర్మాణానికి సర్వే పూర్తయ్యిందని, డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ కూడా సిద్ధమైందని చెప్పారు. దీని కోసం రూ.1480 కోట్ల వ్యయం అంచనా వేసినట్టు వివరించారు. త్వరలో కేంద్రం దీనిపై నిర్ణయం తీసుకుంటుందన్నారు. కరీంనగర్ నుంచి తిరుపతికి నిత్య రైలు నడిపేందుకు తనతో పాటు మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా లేఖలు రాశారని చెప్పారు. అయితే, రద్దీ , సాంకేతిక కారణాల వల్ల అది సాధ్యపడ లేదని, ప్రస్తుతం వారానికి రెండుసార్లు నడుస్తున్న ఈ రైలును నాలుగు సార్లు నడిపేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దేశవ్యాప్తంగా రూ.25 వేల కోట్ల వ్యయంతో 1350 రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తున్నామని, వర్చువల్‌గా ప్రారంభించారని అన్నారు.

# తెలంగాణలో ప్రగతి పరుగులు

### ప్రభుత్వం సహకరిస్తే..మరింత త్వరగా పూర్తి

### కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

### బేగంపేట అంతర్జాతీయ విమానాశ్రయంగా ఉందన్న కోమటిరెడ్డి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణలో రైల్వేల అభివృద్ధిని వేగంగా ముందుకు తీసుకెళు_న్నామని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. బేగంపేట, కరీంనగర్, వరంగల్‌లో అత్యాధునికంగా తీర్చిదిద్దిన అమృత్ భారత్ స్టేషన్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బేగంపేట రైల్వే స్టేషన్‌లో మహిళలే పని చేయబోతున్నారని తెలిపారు. దేశంలో 1,300 రైల్వేస్టేషన్లను అభివృద్ధి చేయాలని కేంద్రం నిర్ణయించిందన్నారు. ప్రమాదాలు జరగకుండా కవచ్ టెక్నాలజీని తీసుకొచ్చినట్లు తెలిపారు.'తెలంగాణలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. రూ.80 వేల కోట్ల పనులకు సంబంధించి ప్రణాళికలు చేస్తున్నాం. దసరా రోజు కొమురవెల్లి రైల్వేస్టేషన్‌ను ప్రారంభిస్తాం. ఎంఎంటీఎస్ రెండో ఫేజ్‌ను ప్రధాని మోదీ ప్రారంభించారు. యాదగిరిగుట్టకు కూడా ఎంఎంటీఎస్ పనులు ప్రారంభిస్తాం' అని కిషన్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని కిషన్ రెడ్డి తెలిపారు. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీకి ప్రధాని నరేంద్రమోడీ శంకుస్థాపన చేస్తే, మాజీ సిఎం కెసిఆర్ కనీసం రాలేదని విమర్శించారు. విప్లవాత్మకమైన అభివృద్ధి పనులు చేసి చూపిస్తామని అన్నారు. ఇప్పటికే చర్లపల్లి రైల్వేస్టేషన్ ను ప్రారంభించుకున్నామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అప్రోచ్ రోడ్ కు భూసేకరణ పూర్తి చేయాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం ఎంత వేగంగా సహకరిస్తే, అంతకంటే వేగంగా కేంద్రం నిధులు మంజూరు చేస్తుందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. అమృత్ భారత్' పథకంలో భాగంగా దేశవ్యాప్తంగా ఆధునికీకరించిన 103 రైల్వే స్టేషన్లను భారత ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ జాబితాలో బేగంపేట, కరీంనగర్, వరంగల్ స్టేషన్లు, ఆంధ్రప్రదేశ్‌కి చెందిన సూళ్లూరు పేట స్టేషన్‌లు ఉన్నాయి. బేగంపేట రైల్వే స్టేషన్‌లో నిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఇతర ప్రముఖులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, చిన్నప్పటి నుంచి చూస్తున్న బేగంపేట స్టేషన్ ఇప్పుడు అంతర్జాతీయ విమానాశ్రయాన్ని తలపించేలా మారిందని ఆనందం వ్యక్తం చేశారు. అలాగే, భవిష్యత్‌లో మరిన్ని రైల్వే స్టేషన్ల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంతో కలిసికట్టుగా పనిచేస్తుందని హామీ ఇచ్చారు. గట్కేసర్ నుండి యాదాద్రి వరకు భక్తుల కోసం ఎంఎంటీఎస్ సర్వీస్‌ను మంజూరు చేసిన కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. నల్గొండ రైల్వే మార్గాన్ని వేగంగా అభివృద్ధి చేయాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కోరినట్లు చెప్పారు.

# వరంగల్ లో అమృత్ భారత్ స్టేషన్ పునరాభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర,రాష్ట్ర మంత్రులు

**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ జిల్లా లో అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా పునరాభివృద్ధి చెందిన వరంగల్ రైల్వేస్టేషన్ ను భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వర్చువల్ గా ప్రారంభించనున్న నేపథ్యంలో వరంగల్ రైల్వేస్టేషన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర భారీ ఉక్కు పరిశ్రమల శాఖ మంత్రి భూపతి శ్రీనివాస రాజు, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, ,ఎంపీ లు డీకే అరుణ,ఈటల రాజేందర్, కడియం కావ్య, నగర మేయర్ గుండు సుధారాణి,ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యే లు రేవూరి ప్రకాశ్ రెడ్డి , కే ఆర్ నాగరాజు, నాయిని రాజేందర్



రెడ్డి, యశస్విని రెడ్డి, జిల్లా కలెక్టర్ డా.సత్య శారద, బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే, రైల్వే ఉన్నత



అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక , ప్రజాస్వామిక తెలంగాణ స్వాప్నికుడు



**సూర్యాపేట,అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ మలి దశ పోరాటంలో చురుకుగా పాల్గొన్న బహుజన విప్లకారుడు మ డారి ప్రభాకర్ అన్నసామాజిక ,ప్రజాస్వామ్యక తెలంగాణ స్వాప్నికుడు అని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జున్ అన్నారు.తెలంగాణ జేఏసీ నాయకుడు మ%శీ%డారి ప్రభాకర్,వర్ధంతినిపురస్కరించుకొని తెలంగాణ జన సమితి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ప్రభాకర్ చిత్రపటానికి పూలమాల వేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ మారోజు వీరన్న చైతన్య స్ఫూర్తితో భహుజన ఉద్యమంలోనూ తెలంగాణ ఉద్యమంలోనూ లో ప్రభాకర్ కీలకపాత్ర పోషించారని అన్నారు. ప్రభాకరణ్ణ కలలు కన్న తెలంగాణ నిర్మాణం కొరకు పోరాడు దాం అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు కన్ను నాగరాజు, తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు గట్ల రమాశంకర్, యువజన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుమార్, కిరణ్ కుమార్,లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు కొంచెం చంద్రకాంత్, జన సమితి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు బచ్చలకూరి గోపి, విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షులు బొమ్మగాని వినయ్ గౌడ్, న్యాయవాది మాంద్ర మల్లయ్య యాదవ్, లక్క పాక నవీన్,రైతుకూలీసంఘంనాయకులు వెంకటరెడ్డి, దశరథ, తదితరులు పాల్గొన్నారు.

## ఆకస్మికంగా తనిఖీ



**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో మొదలయ్యాయని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు. గురువారం సూర్యాపేట పట్టణంలోని ప్రతిభ జూనియర్ కాలేజ్ లో జరుగుతున్న ఇంటర్ మొదటి సంవత్సరం సప్లిమెంటరీ పరీక్షను జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు ఎలాంటి మాల్ ప్రాక్టీస్ జరగకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ సూచించారు. అదనపు కలెక్టర్ వెంట కలెక్టరేట్ ఏ ఓ సుదర్శన్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ సంబంధిత అధికారులు ఉన్నారు.

## మియాపూర్ లో హనుమాన్ జయంతి వేడుకలలో పాల్గొన్న ప్రముఖులు

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..

మియాపూర్ డివిజన్‌లోని మియాపూర్ విలేజ్ లో శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం లో హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభిషేకం మరియు పూజ కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి,తర్వాత, అన్నసమారాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అత్యంత శోభాయమానంగా జరిగిన కార్యక్రమంలో మియాపూర్ కి చెందిన మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బండారు రామచందర్ ముదిరాజ్, మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ యలమంచి ఉదయ్ కిరణ్, దోర్నాల రవికుమార్ గౌడ్, సాంబ శివరావు, వీరమల్ల ప్రవీణ్ గౌడ్, బాబు గౌడ్, బండి రామకృష్ణ గౌడ్ లు పాల్గొన్నారు. ఆలయనిర్వాహకులు, సంఘ సేవకులు, పుర ప్రముఖులు రాచమల్ల కృష్ణ పటేల్, రాచమల్ల ఓం ప్రకాశ్ గౌడ్ వారికి స్వామి సన్నిధిలో ఆశీర్వచనాలు అందించి శాలువాల తో సత్కరించారు. సేవా భావనతో కూడిన సామాజిక ఐక్యతకు ప్రాధాన్యతనిచ్చారు.ఈ కార్యక్రమము లో కిరణ్, , వినోద్, కమలాకర్ మరియు ఇతర ప్రముఖులు హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

# 4 కేజీవీబీలలో కిచెన్ గార్డెన్‌ల ఏర్పాటు...!

## ముందుకు వచ్చిన నిర్మాణ్ సంస్థ...!! అభినందించిన కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...!!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

ఆర్గానిక్ ఉత్పత్తుల పట్ల అవగాహన ను కల్పించడం తో పాటు , క్షేత్ర స్థాయిలో పండించిన పంట దిగుబడి ని ఆహారం గా తీసుకునే అనుభూతిని విద్యార్థులకు కల్పించి.. రాబోయే తరాన్ని ఆరోగ్యకరమైన తరం గా అభివృద్ధి చేసే సదుద్దేశంతో నిర్మణ్ సంస్థ ముందుకు రావడం స్ఫూర్తి దాయకమని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. కొడకండ్ల, దేవరుప్పుల, జనగామ, లింగలఘన్పూర్ కేజీబీవీ లలో కిచెన్ గార్డెన్ ను ఏర్పాటు చేయనున్న నిర్మణ్ సంస్థ ప్రతినిధులు గురువారం లికలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్..అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ లను ఛాంబర్ లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ... నిర్మాణ్ సంస్థ చేసే అభివృద్ధి కార్యక్రమాలకు పూర్తి సహకారం జిల్లా అడ్మినిస్ట్రేషన్ నుండి లభిస్తుందని,



మరిన్ని కిచెన్ గార్డెన్స్ తో పాటుగా పర్యావరణ పరిరక్షక ప్రాజెక్టులతో ముందుకు రావాలని కోరారు. జనగామ వంటి క్రొత్త జిల్లాకు సంస్థ సేవలు ఎంతగానో అవసరమని, సంస్థ లోని పర్యావరణ పరిరక్షణ శాఖ తో పాటు ఇతర ఉత్పత్తి రంగాల, ఉపాధి అవకాశాల మెరుగుకు తోడ్పడే శాఖల సేవలను విస్తరించాలన్నారు. ప్రస్తుతం చేపట్టిన కిచెన్ గార్డెన్ ల ఏర్పాటు కు గ్రాస్ రూట్ లెవెల్ సహకారాన్ని కేజీబీవీ ప్రధానోపాధ్యాయుల ద్వారా అందేలా చూడాలని జి సి డి ఓ కు తెలియజేసారు. అలాగే ఏర్పాటు పనులను పరిశీలించాల్సిందిగా డీఈవో, జి సి డి ఓ లను కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశం లో కలెక్టరెట్ ఏ ఓ మన్సుర్, జి సి డి ఓ గౌసియా బేగమ్, సంస్థ ప్రతినిధులు అరుణ్ కుమార్ మేనేజర్, ఎన్విరాన్మెంట్ ప్రాజెక్ట్స్ కో ఆర్డినేటర్ నిఖిల్ పటేల్ పాల్గొన్నారు.

# 2024 - 25 వానాకాలం (ఖరీఫ్) సీఎంఆర్ లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలి...!

## జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్...!!



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

2024 - 25 వానాకాలం (ఖరీఫ్) సీఎంఆర్ లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ మిల్లర్లకు సూచించారు.గురువారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ వానాకాలం సీఎంఆర్ లక్ష్యాలపై రైస్ మిల్లర్లతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాట్లాడుతూ.. ఇప్పటివరకు జిల్లాలో 2024 - 25 వానాకాలం సీఎంఆర్ లక్ష్యం (75.40) శాతంగా ఉందని పేర్కొన్నారు. అలాగే ఈ సీజన్లో (136867.080) మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుమతైందన్నారు. ఇందులో కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) (91700.944) మెట్రిక్ టన్నులు కాగా (69248.894) మెట్రిక్ టన్నుల సీఎంఆర్ రైస్ డెలివరీ పూర్తయిందన్నారు. మిగిలి ఉన్న ధాన్యం లక్ష్యాలను త్వరగా పూర్తిచేయాలని మిల్లర్లను ఆదేశించారు. జిల్లాలో బాయిల్డ్, రా రైస్ మిల్లర్లు వారికి కేటాయించిన రోజూవారీ లక్ష్యాలను పూర్తి చేయాలని సూచించారు. ఈ సీఎంఆర్ లక్ష్యాలపై ఎవరైనా మిల్లర్లు అలసత్వం వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ధాన్యం బస్తాల అన్లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు.ఈ సమీక్ష సమావేశంలో డీఎం సీఎస్ హతీరాం, డీసీఎస్ఓ సరస్వతి, డీఏఓ రామారావు నాయక్, ఏసీఎస్ఓ ఇర్ఫాన్ అహ్మద్ ఖాన్, డీటీ సీఎస్ లు శ్రీనివాస్, దేవా, మిల్లు అధ్యక్షులు బెల్ది వెంకన్న, బజ్జూరి జయహరి, శ్రీధర్, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.



# అసమానశక్తి ...భక్తికి ప్రతీక ఆంజనేయుడు

## కాంగ్రెస్ నాయకుడు కల్లూరి వెంకట్ రెడ్డి





**అక్షిత న్యూస్, మాడ్గులపల్లి:**

అసమానమైన శక్తికి, భక్తికి, నిస్వార్ధ సేవకు ప్రతీకైనఆంజనేయస్వామి కరుణా కటాక్షాలు ఇస్కబావిగూడెం గ్రామ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కల్లూరి వెంకట్ రెడ్డి-అనితలు అన్నారు. గురువారం మాడ్గుల పల్లి మండలం ఇస్కబావి గూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కల్లూరి వెంకట్ రెడ్డి-అనిత దంపతుల ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తోపుచర్ల, ఇస్కబావిగూడెం, గ్రామాలలోని ఆంజనేయస్వామి దేవాలయాలలో పూజారులు బారువాది మహేష్ శర్మ, బారువాది సతీష్ శర్మలు ఆంజనేయునికి పంచామృత అభిషేకం, నాగవల్లిదాలార్చనతో పాటు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఇస్కబావిగూడెం గ్రామంలోని ఆంజనేయస్వామి దేవాలయంలో గ్రామపంచాయతీ తాజా మాజీ వార్డు సభ్యురాలు మంచికంటి రేణుక -శేఖర్ రెడ్డి, దంపతుల ఆర్ధిక సహకారంతో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కల్లూరి పద్మారెడ్డి-నాగార్జు నమ్మ, కల్లూరి శ్రీనివాస్ రెడ్డి -సునీత, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మంచికంటి నాగిరెడ్డి- అనిత, మడ్డి సుధాకర్ -సునీత, దంపతులతో పాటు మంచికంటి మధు రెడ్డి, అల్గుబెల్లి శేఖర్ రెడ్డి,కొలను పరమేశ్వర్, తంగేళ్ల బిక్షంరెడ్డి, తెనాల గోపాల్ రెడ్డి, పుట్ట సైదులు, మంచికంటి అశోక్ రెడ్డి, మంచికంటి కరుణాకర్ రెడ్డి, జోగిరెడ్ది, మాజీ వార్డు సభ్యురాలు మడ్డి లక్ష్మమ్మ -రాములు, తదితరులు పాల్గొన్నారు.

# నీర్నెముల గ్రామాన్ని సందర్శించిన డి.ఎల్.పి.ఓ ప్రతాప్ నాయక్





**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

రామన్నపేట మండలం నీర్నేముల గ్రామంలో మంచినీటి ట్యాంకులకు మెట్లు లేక ఇబ్బంది పడుతున్నారని తేదీ 24-4-2025 రోజున జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేసిన నేపథ్యంలో అట్టి విషయమై గ్రామంలో పర్యటించి విచారణ కొరకు డి.ఎల్.పీ.వో ప్రతాప్ నాయక్ గురువారం రోజున నీర్నెముల గ్రామంలో పర్యటించి గ్రామ ప్రజలతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు అలాగే గ్రామంలో ఉన్న మరి కొన్ని సమస్యలకు ప్రభుత్వం నుండి నిధులు వస్తే తప్ప పరిష్కారం చేయలేమని తెలిపారు.తక్షణమే మంచినీటి ట్యాంకులకు మెట్లు నిర్మించే విధంగా జిల్లా కలెక్టర్ కి నివేదిక సమర్పిస్తానని ప్రజలందరికీ హామీ ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా పలువురు ప్రజలు మాట్లాడుతూ దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్కరించని యెడల గ్రామంలో నిరాహార దీక్షలు చేసైన సమస్యలను పరిష్కారం కోసం పోరాడుతామని,జిల్లా కలెక్టర్ నిధులనుండైనా తక్షణమే మెట్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ రాపుట్,పంచాయతీ కార్యదర్శి లక్ష్మి, మిషన్ భగీరథ ఏ.ఈ, తాజా మాజీ వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, మాజీ సర్పంచ్ బోయిని ఆనంద్ గ్రామ ప్రజలు బండ జగన్ మోహన్ రెడ్డి,బోయిని మల్లేష్, నాగటి లక్ష్మణ్ ,నేమనంది లింగయ్య ఆవుల కిష్టయ్య, బెల్లం నరసింహ,రామచంద్రం ఆవుల సత్తయ్య,గంగుల విటల్ రెడ్డి గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.




www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

## సంపాదకీయం...

# అగ్నికీలలు మింగేస్తున్నా పాఠాలు నేర్వమా!

హైదరాబాద్‌లో ఇటీవల సంభవించిన ఘోర అగ్ని ప్రమాదం, ఎనిమిది మంది చిన్నారులతో సహా పదిహేడు నిండు ప్రాణాలను బలిగొంది. వేగంగా విస్తరిస్తున్న పట్టణ ప్రాంతాలు అగ్ని ప్రమాదాలకు కేంద్రాలుగా ఎలా మారుతున్నాయో ఈ దుర్ఘటన మరోసారి స్పష్టం చేసింది. వ్యవస్థాపక లోపాలు, మౌలిక సదుపాయాల కొరత, సమిష్టి బాధ్యతలో ఉన్న వైఫల్యాల కారణంగా పదే పదే సంభవిస్తున్న దుస్థితికి ఇది నిదర్శనం. ఇలాంటి ప్రమాదాలు యాదృచ్ఛికంగా జరుగుతాయనుకుంటే పొరపాటే. తరచుగా ఇవి నిబంధనల ఉల్లంఘనలు, మౌలిక లోపాలు, భద్రత పట్ల నిర్లక్ష్యం వంటి పలు అంశాల పర్యవసానమే. ఈ విపత్తుల విష వలయం నుండి బయట పడాలంటే, మన నగరాలు ఎందుకు అగ్నికి ఆహుతవుతున్నాయో సమగ్రంగా విశ్లేషించి, భవనాలను నిర్మించే, నియంత్రించే, నివసించే విధానంలో సమూల మార్పులు తీసుకురావాలి. నిర్లక్ష్యపు నిప్పు రవ్వలు మంటలు చెలరేగడానికి ముఖ్య కారణాలు చూస్తే, భవనాల్లో ఎక్కువగా దారితీసేవి విద్యుత్ సంబంధిత లోపాలే.




నాసిరకం విద్యుత్ వైరింగ్, నిర్వహణ సరిగా లేని పాత వ్యవస్థలు, అధిక లోడు మోస్తున్న సర్క్యూట్లు, అర్హత లేనివారితో చేయించిన తాత్కాలిక మరమ్మతులు%శ్రా%షార్ట్ సర్క్యూట్లు, వైరింగ్ కాలిపోవడానికి ప్రధాన కారణాలుగా నిలుస్తాయి. ముఖ్యంగా పురాతన భవనాలలో, నిబంధనలకు విరుద్ధంగా విస్తరించిన నిర్మాణాలలో ఈ సమస్య తీవ్రం. ఇది నివాస, వాణిజ్య స్థలాలను క్షణంలో అంటుకునే పదార్థాలుగా మారుస్తుంది. వంట గ్యాస్ సిలిండర్ల లీకేజీలు, లోపభూయిష్టమైన రెగ్యులేటర్లు, గ్యాస్ పైప్‌లైన్లు కూడా ప్రమాదకరమే. సులభంగా మంటలు అంటుకునే పెయింట్లు, రసాయనాలు, ప్లాస్టిక్ వంటి వాటిని అజాగ్రత్తగా నిల్వ చేయడం, మానవ నిర్లక్ష్యం కూడా ఇటువంటి ప్రమాదాలకు తోడవుతున్నాయి. అజాగ్రత్తగా వదిలేసిన సిగరెట్లు, వంట చేసేటప్పుడు శ్రద్ధ వహించకపోవడం, సరిగా పర్యవేక్షించకుండా హీటింగ్ పరికరాలు వాడటం వంటివి చిన్నగా మొదలై పెద్ద విపత్తులుగా రూపాంతరం చెందుతాయి. కనీస భద్రతా వ్యవస్థలు లేని ప్రదేశాలలో ఈ లోపాలు ప్రాణాంతకంగా మారతాయి.

ప్రణాళికాబద్ధం కాని వేగవంతమైన పట్టణీకరణ అధిక జనసాంద్రతకు దారితీసింది. వాణిజ్య, నివాస స్థలాలు పక్కపక్కనే ఉండటం, ఒకే భవనాన్ని వివిధ అవసరాలకు వినియోగించడం అగ్ని ప్రమాదాల తీవ్రతను పెంచుతుంది. అనేక నగర చారిత్రక కేంద్రాలు ఇరుకైన వీధులు, ఒకదానికొకటి ఆనుకుని ఉండే భవనాలతో నిండి ఉంటాయి. ఇవి ఆధునిక అగ్నిమాపక వాహనాలు, రెస్క్యూ పరికరాలు సంఘటనా స్థలానికి చేరుకోవడానికి, పనిచేయడానికి తీవ్ర ఇబ్బంది కలిగిస్తాయి. చిన్న మంటలు కూడా నియంత్రణకు అందని మహా విషాదాలుగా మారతాయి. అక్రమ నిర్మాణా లతో పాటు ఆక్రమణలు అత్యవసర మార్గాలను మూసి వేస్తాయి. ప్రాణాలను కాపాడే అవకాశాలను తగ్గిస్తాయి. సరైన నిష్క్రమణ మార్గాలు లేకపోవడం వల్ల మంటలు చెలరేగిన పుడు భవనం నుండి బయటపడటం కష్టమవుతుంది.సమస్యకు మరో కీలక కోణం ఏమిటంటే, మన దేశంలో అగ్ని భద్రతా నియమాలు ఉన్నప్పటికీ, వాటి అమలులో తీవ్ర లోపాలున్నాయి. నేషనల్ బిల్డింగ్ కోడ్, వివిధ రాష్ట్రాల అగ్నిమాపక సేవల చట్టాలు భవన నిర్మాణంలో భద్రతా ప్రమాణాలైన ఫైర్–రెసిస్టెంట్ మెటీరియల్ వాడకం, అత్యవసర నిష్క్రమణ మార్గాలు, ఫైర్ డిటెక్షన్, అణచివేత వ్యవస్థలు, తప్పనిసరి ఆడిట్‌లు, నిరభ్యంతర ధృవీకరణ పత్రం తప్పనిసరి చేస్తాయి. అయినప్పటికీ వీటి ఆచరణలో అనేక లోపాలున్నాయి. తగినంత మంది శిక్షణ పొందిన ఇన్‌స్పెక్టర్లు లేకపోవడం, నియంత్రణ సంస్థలలో వనరుల కొరత, తనిఖీ అనుమతి ప్రక్రియలో జాప్యం, అవినీతి, భద్రతా నియమాలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోకపోవడం, బాధ్యులను న్యాయస్థానాలకు అప్పగించే ప్రక్రియలో లోపం%శ్రా%నిర్లక్ష్యాన్ని ప్రోత్సహిస్తున్నాయి. అనేక భవనాలు, ముఖ్యంగా పెద్ద నివాస, వాణిజ్య సముదాయాలు కూడా, సరైన అగ్నిమాపక అనుమతులు లేకుండా లేదా కాలం చెల్లిన భద్రతా వ్యవస్థలతో పనిచేస్తున్నాయి. అంతేకాకుండా, అగ్ని భద్రత పట్ల విస్తృతమైన ప్రజా అవగాహన లేకపోవడం, సౌలభ్యం ఖర్చులకు ప్రాధాన్యత ఇచ్చే సంస్కృతి కూడా ఈ సమస్య తీవ్రతరం చేస్తున్నాయి. భవనాలలో నివసించే వారికి, పని చేసే వారికి ప్రాథమిక అగ్ని భద్రతా పద్ధతులు, అత్యవసర నిష్క్రమణ మార్గాలు ఎక్కడ ఉన్నాయో తెలియదు.అగ్నిమాపక పరికరాలు ఎలా వాడాలో అవగాహన ఉండదు. ప్రైవేట్ భవనాలలో అగ్నిమాపక డ్రిల్స్ నిర్వహించడం చాలా అరుదు. ఓవర్‌లోడ్ అయిన ఎలక్ట్రికల్ సాకెట్లు, అడ్డంగా ఉన్న మెట్ల మార్గాలు వంటి చిన్న చిన్న భద్రతా లోపాలను ఒక పెద్ద ప్రమాదం జరిగే వరకు పట్టించుకోని ధోరణి ఎక్కువగా ఉంటుంది.

ఈ బహుముఖ సమస్యను పరిష్కరించడానికి పటిష్టమైన, సమగ్ర వ్యూహం అవసరం. దీనికి ప్రభుత్వ నిబద్ధత, కఠినమైన అమలు, మౌలిక సదుపాయాల కల్పన, ప్రజా భాగస్వామ్యం తప్పనిసరి. కేవలం చట్టాలు ఉండటం కాదు. వాటిని అమలు చేసే యంత్రాంగం బలంగా ఉండాలి. వాణిజ్య, నివాస, పారిశ్రామిక, ప్రభుత్వ భవనాలకు తప్పనిసరిగా నిర్ణీత కాల వ్యవధిలో అగ్ని భద్రతా ఆడిట్‌లు నిర్వహించాలి. వీటిని స్వతంత్ర, అర్హత కలిగిన థర్డ్ పార్టీల ద్వారా చేయించాలి. నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. అవసరమైతే ప్రాంగణాలను సీల్ చేయాలి. ప్రమాదం జరిగితే క్రిమినల్ బాధ్యత వహించేలా చట్టాలు బలంగా ఉండాలి. అనుమతి ప్రక్రియను పారదర్శకంగా, అవినీతి రహితంగా, సాంకేతిక ఆధారితంగా మార్చాలి. రెండవది, అగ్నిమాపక విభాగాన్ని బలోపేతం చేయడానికి గణనీయమైన పెట్టుబడి పెట్టాలి. పట్టణ సవాళ్లకు అనుగుణంగా ఆధునిక పరికరాలు, శిక్షణ పొందిన సిబ్బంది సంఖ్యను పెంచడం, కమ్యూనికేషన్ వ్యవస్థలు మెరుగుపరచడం, నీటి వనరుల లభ్యత (ఫైర్ హైడ్రెంట్లు) వంటివి వారికి తప్పనిసరిగా అందించాలి. పట్టణ ప్రణాళికలోనే అగ్ని భద్రతను ఒక భాగంగా చూడాలి. పాత భవనాలకు ఆధునిక భద్రతా సదుపాయాలను కల్పించడానికి ప్రోత్సాహకాలు ఇచ్చి, క్రమంగా వాటిని తప్పనిసరి చేయాలి. మూడవది, భవనాల యజమానులు, ఆపరేటర్లు, నిర్వాహకులు తమ ప్రాంగణాలలో అగ్ని భద్రతా ప్రమాణాలను పాటించే బాధ్యతను చట్టపరంగా వహించాలి. విద్యుత్ వ్యవస్థలు, అగ్నిమాపక పరికరాలు, అత్యవసర నిష్క్రమణ మార్గాలను క్రమం తప్పకుండా తనిఖీ నిర్వహణ చేయడం విధిగా మారాలి. చివరగా, విస్తృతమైన అవగాహన కార్యక్రమాలు ప్రాథమిక శిక్షణ ద్వారా పౌరులను అగ్ని భద్రతపై చైతన్యపరచాలి. ప్రమాదకర పరిస్థితులను ఎలా గుర్తించాలి. అగ్నిమాపక పరికరాలను ఎలా ఉపయోగించాలి,

---

# అభివృద్ధిలో భాగమే రైల్వేల ఆధునీకరణ

## వరంగల్ స్టేషన్ ప్రారంభోత్సవంలో డికె అరుణ

**వరంగల్, అక్షిత ప్రతినిధి :**

అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా గురువారం వరంగల్ రైల్వే స్టేషన్ పునరుద్ధరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేంద్రమంత్రి భూపతి శ్రీనివాస వర్మ, ఎంపీ డీకే అరుణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద అభివృద్ధి చేసిన 103 రైల్వే స్టేషన్లలో వరంగల్, బేగంపేట్, కరీంనగర్



స్టేషన్లను ప్రారంభించడం గర్వకారణమ్నారు. ఇవన్నీ కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన అభివృద్ధి శ్రేణిలో భాగమే అని ఆమె తెలిపారు. రైల్వే స్టేషన్లను అత్యాధునిక సదుపాయాలతో పునఃనిర్మాణం చేసి, సామాన్య ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తున్న ప్రధాని నరేంద్ర మోడీకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. 2014 నుంచి వరంగల్ ప్రాంతంలో అనేక అభివృద్ధి పనులను చేపట్టి కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని, ఇదంతా మోడీ నిష్పక్షపాత పరిపాలనకు నిదర్శనమని పేర్కొన్నారు. విద్య, వైద్యం, రోడ్లు, రైల్వే రంగాల్లో కేంద్రం నిధులు కేటాయిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నదని, ఇది మతపరమైన లేదా ప్రాంతీయ వివక్ష లేకుండా దేశంలోని ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలన్న ప్రధాని దృఢ సంకల్పానికి నిదర్శనమని ఆమె అన్నారు.



---

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలి

## –రాష్ట్ర రెవెన్యూ హౌజింగ్ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

## –డబల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలి

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలని రాష్ట్ర రెవెన్యూ హౌజింగ్ సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం మంత్రి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఇందిరమ్మ ఇండ్లు, భూ భారతి ఎదులాపురం మునిసిపాలిటీ అభివృద్ధి పై అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను అధికారులు చిత్తశుద్ధి తో పూర్తి చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల క్రింద మొదటి విడతగా ప్రతి మండలంలోని ఒక్కో గ్రామాన్ని ఎంపిక చేసి జిల్లా వ్యాప్తంగా 875 ఇండ్లు మంజూరు చేయగా, 475 ఇండ్లు గ్రౌండింగ్ అయినట్లు తెలిపారు. 420 కి పైగా ఇండ్లు బేస్మెంట్ లెవల్ పూర్తి చేయగా, మొదటి విడత లక్ష రూపాయలు మంజూరు చేశామన్నారు. ప్రస్తుతం ఇండ్లు కట్టుకొవడానికి సిద్ధంగా లేని వారి నుండి అంగీకారం తీసుకొని, అర్హులైన మరొకరికి మంజూరు కు చర్యలు తీసుకోవాలని అన్నారు. డ్వాక్రా ద్వారా రుణాలు అవసరమయ్యే వారికి అందించాలని, డ్రాప్ అయ్యే వారిని రెండో విడతలో కేటాయించాలని అన్నారు. ప్రతి సోమవారం విడతల వారి డబ్బును మంజూరు చేసి, లబ్ధిదారులకు అందిస్తున్నామన్నారు.రెండో విడత క్రింద నియోజకవర్గానికి 3500 ఇండ్లు కేటాయించగా, జిల్లాకు 17983 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు లక్ష్యం కేటాయించామన్నారు. 12276 ఇండ్లకు సంబంధిత నియోజకవర్గాల నుండి మంజూరు కు ప్రతిపాదనలు రాగా, ఇప్పటివరకు 7212 ఇండ్లు ఇంచార్జ్ మంత్రివర్యుల ఆమోదం పొంది, జాబితా అందిందన్నారు.డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు సంబంధించి లబ్ధిదారుల జాబితా వచ్చే నెల మొదటి వారంలో పూర్తి చేయాలన్నారు. అర్హులైన లబ్ధిదారుల ఎంపికకు విధి విధానాలు ఖచ్చితంగా అమలు పర్చాలన్నారు. కడు పేదవారు ఇండ్ల స్థలం లేనివారిని ఎంపిక చేయాలన్నారు.భూ భారతి–2025 క్రింద ప్రతి మండలంలో అవగాహన సదస్సులు నిర్వహించామన్నారు. పైలట్ ప్రాజెక్ట్ క్రింద జిల్లాలోని నేలకొండపల్లి మండలాన్ని ఎంపిక చేసి, మండలంలోని అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, భూ సమస్యల దరఖాస్తులు స్వీకరించామన్నారు. రెండో విడతగా జిల్లాలోని బోనకల్ మండలంలోని అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించామన్నారు. నేలకొండపల్లి మండలంలో రెవెన్యూ సదస్సుల ద్వారా 3264 దరఖాస్తులు స్వీకరించగా అందులో 1786 సాదా బైనామ దరఖాస్తులు ఉన్నట్లు తెలిపారు. కోర్ట్ నుండి సాదా బైనామా విషయమై కేస్ వెకేట్ కాగానే దరఖాస్తులు పరిష్కారం చేసేలా విచారణ లు, సర్వేలు పూర్తిచేసి, సిద్ధం చేయాలన్నారు. ప్రభుత్వ భూమి భూసేకర చేసిన భూమి విషయంలో జాగ్రత్తలు చేపట్టాలన్నారు. అసైన్డ్ భూముల్లో ఉన్న పేదవారికి పట్టాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. సిసిఎల్ఏ నుండి ఏలాంటి ఉత్తర్వులు కావాలన్న సమాచారం ఇవ్వాలన్నారు. జిల్లాలోని ఎర్రుపాలెం మండలం మూలుగుమాడును రీ సర్వే కి పైలట్ గ్రామంగా ఎంపిక చేశామన్నారు. పైలట్ గ్రామంలో రీ సర్వే పూర్తిచేస్తే, భవిష్యత్తులో రాష్ట్ర మంతటికి రీ సర్వే కి సమస్యల విషయమై క్లారిటీ వస్తుందన్నారు. రీ సర్వే లో ప్రజల ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని రీ సర్వే తో నక్ష తయారుతో మంచి జరుగుతుందా, సమస్యలు పరిష్కారం అవుతున్నాయా, ఎందరికి మంచి జరుగుతుంది వాస్తవ నివేదిక సమర్పించాలన్నారు. జూన్ 2 నుండి అన్ని మండలాల్లో సర్వేకి మండలానికి 2 టీములు సిద్ధం చేయాలన్నారు. జిల్లాలో 465 మంది లైసెన్స్ సర్వేయర్లకు దరఖాస్తు చేశారని రిటైర్ ప్రస్తుత సర్వేయర్లతో వీరందరికి శిక్షణ ఇవ్వాలన్నారు. శిక్షణ సోమవారం నుండి ప్రారంభించాలని శిక్షణకు జిల్లాలో పక్కా ప్రణాళిక చేయాలన్నారు.ఎదులాపురం మునిసిపాలిటీ ని ఆదర్శంగా తీర్చిదిద్దే%శీ%దుకు చేపట్టాల్సిన పనుల విషయమై ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. మునిసిపాలిటీ లో 32 వార్డులు, 60 వేల జనాభా ఉందన్నారు. పారిశుద్ధ్యం, పెండింగ్ బిల్లులు, అనుమతులపై దృష్టి పెట్టాలన్నారు. వ్యర్థాల నుండి ఆదాయం సమకూరే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. కావాల్సిన సిబ్బంది ఏర్పాటుచేస్తామన్నారు. ప్రభుత్వ భూమిని గుర్తించి, రక్షణ చేయాలన్నారు. త్రాగునీటి, రోడ్లు, సదుపాయాల, హై టెన్షన్ వైర్ల తరలింపు కు చర్యలు తీసుకోవాలని అన్నారు. తీగల వంతెన నిర్మాణంలో ఇండ్లు కోల్పోయిన 28 మంది పేదవారికి ప్రత్యామ్నాయ స్థలం చూపాలన్నారు. తక్కువ మొత్తంలో అందంగా మునిసిపాలిటీ ని తీర్చిదిద్దేందుకు ప్రణాళిక చేయాలన్నారు.సమీక్షలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల వేగవంతానికి నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించామన్నారు. భూ భారతి క్రింద పైలట్ మండలాల భూ సమస్యల పరిష్కారానికి కార్యాచరణ చేశామన్నారు. ఎదులాపురం మునిసిపాలిటీ లో పారిశుద్ధ్యం పై ప్రత్యేక శ్రద్ధ పెట్టామన్నారు. మునిసిపాలిటీ అభివృద్ధి కి ప్రాధాన్యత ప్రకారం పనులు చేపట్టనున్నట్లు కలెక్టర్ అన్నారు.ఈ సమీక్ష లో అదనపు కలెక్టర్ పి శ్రీనివాస రెడ్డి డిఆర్డీవో సన్యాసయ్య జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత ఆర్డీవోలు నర్సింహారావు రాజేందర్ పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్ ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు ఎదులాపురం మునిసిపల్ కమీషనర్ శ్రీనివాస రెడ్డి తహశీల్దార్లు వెంకటేశ్వర్లు రమాదేవి అధికారులు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

## ఆట



# ఆర్సీబీలోకి ఇంగ్లాండ్ ప్లేయర్ జకాబ్ బెతెల్

**అక్షిత ప్రతినిధి :**

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు అభిమానులకు అదిరే న్యూస్. 17పాయింట్లతో ఇప్పటికే ప్లేఆఫ్స్?కు అర్హత సాధించిన ఆర్సీబీ, ఈసారి ఛాంపియన్?గా నిలవడమే టార్గెట్?గా పెట్టుకుంది. ఈ నేపథ్యంలోనే జట్టులో కీలక మార్పు చేసింది. టీ 20 స్పెషలిస్ట్?ను రంగంలోకి దింపింది. దీంతో ఆర్సీబీ ఫ్యాన్స్ ఫుల్ ఖుషీలో ఉన్నారు. ఇంతకీ ఆ ప్లేయర్ ఎవరంటే?ఐపీఎల్ పునః ప్రారంభమైన తర్వాత ఇంగ్లాండ్ ప్లేయర్ జకాబ్ బెతెల్ భారత్?కు వచ్చాడు. కానీ, అతడు ప్లేఆఫ్స్?కు అందుబాటులో ఉండడం లేదు. మే 29న ఇంగ్లాండ్– వెస్టిండీస్ వన్డే సిరీస్ ప్రారంభం కానుంది. ఈ సిరీస్? నేపథ్యంలో బెతెల్ మళ్లీ తన స్వదేశం వెళ్లనున్నాడు. ఈ కారణంగా ఐపీఎల్ ప్లేఆఫ్స్?కు దూరం కానున్నాడు. దీంతో ఆర్సీబీ అతడి రిప్లేస్?మెంట్ ప్రకటించింది. బెతెల్ స్థానంలో న్యూజిలాండ్ స్టార్ ప్లేయర్ టిమ్ సీఫెర్ట్?ను తీసుకున్నట్లు గురువారం వెల్లడించింది.ఆర్సీబీకి టిమ్ సీఫెర్ట్?తో? రూ.2 కోట్లకు అగ్రిమెంట్ కుదిరింది. అతడు మే 24 తర్వాత జట్టుతో చేరనున్నాడు. ఈ సీజన్?లో ఆర్సీబీ మే 23న సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో మ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచే బెతెల్?కు ఆఖరిది. ఆ తర్వాత బెతెల్ స్థానంలో సీఫెర్ట్ రానున్నాడు. లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌తో మే 27న ఆర్సీబీ లీగ్?లో తమ? చివరి మ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచ్?లో సీఫెర్ట్ బరిలో దిగే ఛాన్స్ ఉంది.కాగా, ఇప్పటి దాకా 66 టీ20లు ఆడిన సీఫెర్ట్ 142.86 స్ట్రైక్ రేట్?తో 1540 పరుగులు చేశాడు. ఇందులో 80 సిక్స్?లు ఉండడం విశేషం. ఈ ఏడాది ఫుల్ స్వింగ్?లో ఉన్నాడు. 2025లో సీఫెర్ట్ 5 మ్యాచ్?లు ఆడగా 207.50 స్ట్రైక్? రేట్?తో 249 పరుగులు చేశాడు. ఇక సీఫెర్ట్ 2021లోనే ఐపీఎల్ అరంగేట్రం చేశాడు. 2021– 22 రెండు సీజన్లలో కలిపి కోల్?కతా నైట్?రైడర్స్?, ఢిల్లీ క్యాపిటల్స్? తరపున మూడు మ్యాచ్?లు ఆడాడు.మే 23న బెంగళూరు చిన్నస్వామి వేదికగా ఆర్సీబీ– సన్‌రైజర్స్ హైదరాబాద్ మ్యాచ్ జరగాల్సి ఉంది. అయితే ఈ మ్యాచ్‌కు వర్షం ముప్పు ఉంది. దీంతో ఈ మ్యాచ్‌ను లఖ్‌నవూ ఎకాన స్టేడియానికి తరలించారు.

# 11వ సారి ప్లే ఆఫ్స్‌కు ముంబై..

**అక్షిత ప్రతినిధి :**

మరో మ్యాచ్ మిగిలి ఉండగనే ఐదుసార్లు చాంపియన్ ముంబై ఇండియన్స్ ప్లే ఆఫ్స్ కు అర్హత సాధించింది. మంగళవారం ఢిల్లీ క్యాపిటల్స్ తో జరిగిన మ్యాచ్ లో 59 పరుగులతో నెగ్గిన ముంబై.. తమ కెరీర్లో 11వ సారి నాకౌట్ కు అర్హత సాధించింది. తాజా ఫలితంతో ఢిల్లీ ప్లే ఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించింది. ఇక ముంబైలోని వాంఖెడే స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్ లో టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ముంబై నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 180 పరుగుల భారీ స్కోరు సాధించింది. సూర్య కుమార్ యాదవ్ అజేయ ఫిఫ్టీ (43 బంతుల్లో 73 నాటౌట్, 7 ఫోర్లు, 4 సిక్సర్లు)తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. ముఖేశ్ కుమార్ రెండు వికెట్లు తీసి టాప్ గా నిలిచినా, భారీగా పరుగులు సమర్పించుకున్నాడు. ఇక ఛేజింగ్ లో ఢిల్లీ 18.2 ఓవర్లలో 121 పరుగులకు కుప్పకూలింది. మిడిలార్డర్ బ్యాటర్ సమీర్ రిజ్వీ (39) టాప్ స్కోరర్ గా నిలిచాడు. మిషెల్ శాంట్నర్ (3/11) పొదుపుగా బౌలింగ్ చేయడంతోపాటు మూడు కీలక వికెట్లు తీశాడు. బ్యాటింగ్ కు కష్టసాధ్యమైన ఈ పిచ్ పై ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ముంబై కాస్త కష్టపడింది. స్టార్ ఓపెనర్ రోహిత్ శర్మ (5) వికెట్ కు త్వరగానే కోల్పోయిన ముంబైని.. ర్యాన్ రికెల్టన్ (25), విల్ జాక్స్ (21) ఆదుకున్నారు. వీరిద్దరూ రెండో వికెట్ కు 25 పరుగులు జోడించి, ఇన్నింగ్స్ నిర్మించారు. ఆ తర్వాత కొద్ది తేడాతో వీరిద్దరూ వెనుదిరిగినా, సూర్య మాత్రం తన మాస్ బ్యాటింగ్ చూపించాడు. ఆరంభంలో ఆచి తూచి ఆడిన సూర్య.. ఇన్నింగ్స్ స్లాగ్ ఓవర్లలో రెచ్చిపోయాడు. అగ్నికి వాయువు తోడైనట్లు చివర్లో నమన్ ధీర్ (24 నాటౌట్) వేగంగా ఆడాడు. అంతకుముందు తెలుగు కుర్రాడు తిలక్ వర్మ (27) ఫర్వాలేదనిపించాడు. చివరి 21 బంతుల్లో 57 పరుగులను సూర్య, నమన్ సాధించడం విశేషం. అనారోగ్యం కారణంగా ఈ మ్యాచ్ కు రెగ్యులర్ కెప్టెన్ అక్షర్ పటేల్ దూరం కావడంతో ఢిల్లీ బలహీన పడింది. ఈక్రమంలో డుప్లెసిస్ నాయకత్వ బాధ్యతలు వహించాడు. అయితే కీలకమైన మ్యాచ్ లో భారీ టార్గెట్ ఛేదించడంలో ఢిల్లీ బ్యాటర్లు తేలిపోయారు. పవర్ ప్లేలోనే మూడు కీలక వికెట్లు కేఎల్ రాహుల్ (11), డుప్లెసిస్ (6), అభిషేక్ పొరెల్ (6) లను కోల్పోయి, ఛేజింగ్ లో వెనకబడింది. ఈ క్రమంలో రిజ్వీతోపాటు విప్రజ్ నిగమ్ (20) కాస్త వేగంగా ఆడే ప్రయత్నం చేసి ఔటయ్యాడు. ఆ తర్వాత రిజ్వీతోపాటు ట్రిస్టన్ స్టబ్స్ (2), అశుతోష్ శర్మ (18) త్వరగా ఔట్ కావడంతో ఢిల్లీ మ్యాచ్ నుంచి ఔటయిపోయింది. ఈ విజయంతో గుజరాత్ టైటాన్స్, ఆర్సీబీ, పంజాబ్ కింగ్స్ లతోపాటు ముంబై కూడా టాప్–లో స్థానం సంపాదించి, ప్లే ఆఫ్స్ కు అర్హత సాధించింది.




# బంగారం జిగేల్.. ఒక్కరోజే రూ.1,910 పెరిగిన ధర

## రూ.98,450గా తులం విలువ

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

**బంగారం ధరలు మళ్లీ పెరిగాయి. నిన్నమొన్నటిదాకా తగ్గుముఖం పట్టిన రేట్లు.. బుధవారం ఒక్కసారిగా ఎగిశాయి. ఈ క్రమంలోనే ఢిల్లీలో 24 క్యారెట్ (99.9 స్వచ్ఛత) 10 గ్రాముల విలువ రూ.1,910 ఎగబాకి రూ.98,450గా నమోదైంది. ఈ మేరకు అఖిల భారత సరఫా అసోసియేషన్ తెలియజేసింది. కాగా, అంతర్జాతీయ అనిశ్చిత పరిస్థితుల నడుమ మదుపరులు మరోసారి తమ పెట్టుబడులను పసిడి వైపునకు మళ్లించారు. ధరలు ఈ స్థాయిలో పెరిగేందుకు ఇదే కారణమని మార్కెట్ నిపుణులు తాజా ట్రేడింగ్ సరళిని విశ్లేషిస్తున్నారు.**

## హైదరాబాద్‌లో..

హైదరాబాద్‌లోనూ బంగారం ధరలు భారీగా పెరిగాయి. 24 క్యారెట్ తులం రేటు రూ.2,400 పుంజుకొని రూ.97,420 వద్ద స్థిరపడింది. 22 క్యారెట్ 10 గ్రాములు రూ.2,200 అందుకొని రూ.89,300 వద్ద నిలిచింది. మరోవైపు ఢిల్లీలో కిలో వెండి ధర రూ.1,660 పెరిగి రూ.99,160గా ఉన్నది. ఇక పెండ్లిళ్ల సీజన్ కావడంతో బంగారం, వెండికి డిమాండ్ సహజంగానే ఉన్నదని, దేశ–విదేశీ పరిస్థితులు సైతం రేట్లు పెరిగేలా చేస్తున్నాయని బులియన్ మార్కెట్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.కాగా, దేశీయ మార్కెట్‌లో గత నెల ఏప్రిల్‌లో 24 క్యారెట్ 10 గ్రాముల రేటు మునుపెన్నడూ లేనివిధంగా రికార్డు స్థాయిలో రూ.1,01,600 పలికిన విషయం తెలిసిందే. అలాగే అంతకుముందు నెల మార్చిలో కిలో వెండి ధర ఆల్‌టైమ్ హైని తాకుతూ రూ.1,03,500గా నమోదైన సంగతీ విదితమే.

## ఫ్యూచర్ మార్కెట్‌లో..

స్పాట్ మార్కెట్‌తోపాటు ఫ్యూచర్ మార్కెట్‌లోనూ బంగారం జిగేల్‌మంటున్నది. బుధవారం మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)పై జూన్ డెలివరీకిగాను గోల్డ్ కాంట్రాక్ట్స్‌లో 10 గ్రాములు రూ.95,665గా ట్రేడ్ అయ్యింది. మునుపటితో పోల్చితే రూ.824 పెరిగింది. ఇక అంతర్జాతీయంగా స్పాట్ గోల్డ్ రేటు ఔన్స్‌కు 3,311.76 డాలర్లు పలికింది. ఫ్యూచర్ గోల్డ్ రేటు ఔన్స్‌కు 3,319.18 డాలర్లుగా ఉన్నది. క్రితం రోజుతో చూస్తే 21 నుంచి 24 డాలర్ల మేరకు పెరుగుదల చోటుచేసుకున్నది.ఫారెక్స్ మార్కెట్‌లో డాలర్ బలహీనపడటం బంగారం ధరల పెరుగుదలకు ఊతమిచ్చింది. ద్రవ్యలోటు భయాలతో అమెరికా క్రెడిట్ రేటింగ్‌ను మూడీస్ తగ్గించడం వల్ల సావరిన్ రిస్క్‌ను మదుపరులు పసిగట్టారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

## బిజినెస్..

# జూలై 8కల్లా కుదురుస్తాం!

## అమెరికాతో ట్రేడ్ డీల్‌పై భారత్ ఆశాభావం

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

జూలై 8కల్లా భారత్–అమెరికా నడుమ మధ్యంతర వాణిజ్య ఒప్పందం కుదిరే వీలుందని కేంద్ర ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేస్తున్నది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గత నెలలో ప్రతీకార సుంకాలకు తెరతీసిన విషయం తెలిసిందే. అయితే ఆయా దేశాలతో వాణిజ్య చర్చల్లో భాగంగా జూలై 9దాకా (90 రోజులపాటు) సదరు సుంకాల అమలును వాయిదా వేసిన సంగతీ విదితమే. ఈ క్రమంలోనే భారత్‌పై విధించిన 26 శాతం అదనపు సుంకాలు ఆగిపోయాయి. అయినప్పటికీ 10 శాతం బేస్‌లైన్ టారిఫ్‌లు మాత్రం పడుతూనే ఉన్నాయి. ఈ క్రమంలో అమెరికాతో ట్రేడ్ డీల్‌కు మోదీ సర్కారు తీవ్రంగా ప్రయత్నిస్తుండగా, జూలై 8కల్లా ఒప్పందం కుదురుతుందన్న ఆశాభావాన్ని ఓ ప్రభుత్వ ఉన్నతాధికారి ఒకరు కనబర్చారు. ప్రతీకార సుంకాల నుంచి పూర్తిగా ఉపశమనం లభించేలా కృషి చేస్తున్నట్టు ఆయన తాజాగా తెలిపారు. చర్చలు జరుగుతూనే ఉన్నాయన్నారు. నిజానికి ఇప్పటికే కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పియూష్ గోయల్ అమెరికాకు వెళ్లి అక్కడి వాణిజ్య మంత్రితో ఈ విషయమై చర్చలు జరిపినది తెలిసిందే. అయినప్పటికీ ఇప్పటివరకైతే ఎలాంటి ఫలితం లేకుండా ఉన్నది. మరి ప్రతీకార సుంకాల తొలగింపునకు ట్రంప్ సర్కారు ఏమాత్రం అంగీకరిస్తుందో చూడాలి.

## ఘనంగా శ్రీ అభయాంజనేయ జన్మదిన వేడుకలు.





**నేరేడుచర్ల అక్షిత ప్రతినిధి :**

నేరేడుచర్ల మండల పరిధిలోని పెంచికల్ దిన్నె గ్రామంలోని శ్రీ అభయాంజనేయ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ సీతారామాంజనేయ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఉదయం ముందుగా విగ్నేశ్వర స్వామికి తొలి పూజ చేయగా శ్రీ అభయాంజనేయ స్వామివారికి పాలాభిషేకం తదనంతరం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో సుమారు 2000 మందికి దాతల సహకారంతో మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్వామివారి దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి సాయంత్రం హనుమాన్ చాలీసా పారాయణం భజన కార్యక్రమాలతో ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వల్లంశెట్ల లచ్చయ్య , వీరమాచనేని కృష్ణయ్య , ప్రసాద్ రావు , అల్వాల శ్రీధర్ , కట్టా రవి , వల్లంశెట్ల రామయ్య , పెరుగు నాగరాజు , భార్గవ్ సైదులు, పిండెం హరిబాబు , నాగయ్య , మురళి , సైదులు , తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో ఘనంగా హనుమన్ జయంతి వేడుకలు

**అక్షిత న్యూస్ అనంతగిరి**



సూర్యాపేట జిల్లా అనంతగిరి మండల కేంద్రంలో హనుమన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మండల కేంద్రం లోని బీసీ కాలనీ ప్రసన్నంజనేయ స్వామి ఆలయం లో విశేష పూజలు, అభిషేకం, మరియు ఆకుపూజలు నిర్వహించడం జరిగినది, ఈ కార్యక్రమంలో అయ్యప్ప ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు మాట్లాడుతూ రాబోయే కాలం లో అనంతగిరి మండల ప్రజలంతా సుభిక్షంగా వుండాలని స్వామి ని వేడుకోవడం జరిగింది అని అన్నారు, విశేషం గా భక్తులు పాల్గొని స్వామి కి కొబ్బరికాయలు, పండ్లు సమర్పించారు, ఈ కార్యక్రమం లో అయ్యప్ప ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు, పందిరి వీరయ్య, ఐతనబోయిన వెంకటేశ్వర్లు,కక్కిరేణి ప్రభాకర్, సంగబోయిన ఉపేందర్, గాదం శ్రీను, ఐస్ లింగయ్య, జానయ్య పాల్గొన్నారు.

## బేగంపేట రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

**ఆలేరు, అక్షిత ప్రతినిధి :**



ఆత్మకూర్ (ఎం) : బేగంపేట రైల్వేస్టేషన్ ను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో కలిసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రారంభించారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద లక్ష కోట్ల వ్యయంతో 1300కు పైగా రైల్వేస్టేషన్ల పునరాభివృద్ధి ప్రకటన....తెలంగాణ రాష్ట్రంలోని 40 రైల్వేస్టేషన్లలో దాదాపు రూ. 2,750 కోట్లతో సాగుతున్న పునరాభివృద్ధి పనులతో ప్రజలకు అందుబాటులోకి వస్తుంది అని అన్నారు. తెలంగాణలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అయినా యాదాద్రికి ఎంఎంటీఎస్ మెట్రో రైల్ సేవలను భక్తులకు త్వరలో అందుబాటులోకి తీసుకురావాలని కేంద్ర మంత్రివర్యులు గౌరవ కిషన్ రెడ్డికి మరియు రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో దక్షిణ మధ్య రైల్వే జిఎంతో జరిగింది. ఈ సందర్భంగా యాదాద్రికి ఎంఎంటీఎస్ రైలు సేవలు ప్రారంభిస్తామని తెలియజేశారు.

## పారిశుద్ధ్య కార్మికునికి పది వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేత

**అడ్డగూడూర్,అక్షిత ప్రతినిధి –:**



అడ్డగూడూరు మండలం జానకిపురం గ్రామానికి చెందిన పారిశుద్ధ్య కార్మికుడు బోనాల రాములు గత కొద్ది రోజుల క్రితం విధులు నిర్వహిస్తూ ప్రమాదవశాత్తు ట్రాక్టర్ పై నుండి కింద పడడంతో చేతి వేళ్ళు విరిగి ఆసుపత్రిలో చేరారు. ఇట్టి విషయం తెలుసుకున్న అడ్డగూడూరు ఎంపీడీవో శంకరయ్య, పంచాయతీ కార్యదర్శులు కలిసి బోనాల రాములకు పదివేల రూపాయల ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి 30 వేల ఆర్థిక సహాయం

**ఆలేరు, అక్షిత ప్రతినిధి :**

ఆత్మకూర్ ఎం మండల పరిధిలోని పల్లెర్ల గ్రామానికి చెందిన సంఘపాక నవీన్ తండ్రి శివయ్య బైక్ పై నుండి హైదరాబాద్ కి వెళ్తుండగా భువనగిరి ఎల్లమ్మ గుడి దగ్గర కారు ఢీకొనడంతో తీవ్ర గాయాలు అయ్యాయి చికిత్స నిమిత్తం హైదరాబాద్ లోని హాస్పటల్లో చేర్పించారు నవీన్ కుటుంబా ఆర్థిక పరిస్థితి తెలుసుకున్న తోటి స్నేహితులు తమ వంతు సహాయంగా 30 వేల రూపాయలు అతని కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కన్నెబోయిన రవి, లోడి రాజు, సోలిపురం సురేందర్ రెడ్డి, బైరోజు నరేష్, తండ మల్లేష్, మత్స్యగిరి తోటి స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.



# వైద్య సేవలపై సంతృప్తి

## పిహెచ్ సీ ఆకస్మిక తనిఖీ కలెక్టర్ ఇలా త్రిపాఠి







**అడవిదేవులపల్లి, అక్షిత ప్రతినిధి :**

అడవిదేవులపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం ద్వారా సంతృప్తికరమైన వైద్య సేవలు అందిస్తున్నందుకుగాను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పి.హెచ్.సి డాక్టర్, వైద్య సిబ్బందిని అభినందించారు. గురువారం ఆమె ఏడిపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి ఏఎన్సి రిజిస్టర్, ఓపి రిజిస్టర్, ఈడిడీ క్యాలెండర్, ఏఎన్సీ చెకప్ రిజిస్టర్ అన్నింటిని పరిశీలించి రిజిస్టర్ లన్నీ ఎప్పటికప్పుడు నిర్వహిస్తుండడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఎలాంటి కేసులు పి.హెచ్.సికి వస్తున్నాయని? రిఫరల్ హాస్పిటల్ కి ఎక్కడికి పంపిస్తున్నారని? పిహెచ్ సి డాక్టర్ జానకిరాములు ను అడుగగా మిర్యాలగూడకు పంపిస్తామని తెలిపారు. గురువారం ఎంత మంది ఓపి వచ్చారని ?అడగగా 35 మంది పేషెంట్లు ఓపి రికార్డు అయిందని తెలియజేశారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ మండల కేంద్రంలో ఉన్న భవిత కేంద్రాన్ని తనిఖీ చేయగా అక్కడ విద్యుత్తు కనెక్షన్ సరిగా లేనందున తక్షణమే విద్యుత్తు సౌకర్యాన్ని కల్పించాలని ఆదేశించారు. అలాగే కిటికీలకు అద్దాలు వేయించాలని, టాయిలెట్లకు అండర్ డ్రైనేజీ తో పాటు ,నిరంతరం నీటి సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అంతేకాక భవిత కేంద్రంలో ర్యాంపు ఏర్పాటు చేయాలని ,ఇంకా ఏమైనా సహాయం అవసరమైతే చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ఆ తర్వాత జిల్లా కలెక్టర్ స్థానిక తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లి ప్రభుత్వ భూములు, అటవీ భూములను సర్వే చేసిన వివరాలతో రిపోర్ట్ పంపించాలని తహసిల్దారు వి.రాగ్యానాయక్ ను ఆదేశించారు. ముఖ్యంగా ఎంజాయ్ మెంట్ సర్వే ప్రకారం ఎవరెవరు పట్టా పొజిషన్లో ఉన్నారు ?ఎవరు కబ్జాలో ఉన్నారో పూర్తి వివరాలను సమర్పించాల్సిందిగా ఆమె ఆదేశాలు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ వెంట ఇన్చార్జి రెవెన్యూ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్, మండల ప్రత్యేక అధికారి, డిఎస్ఓ వెంకటేశం, తహసిల్దార్ రాగ్యా నాయక్ ,ఎంఈఓ, తదితరులు ఉన్నారు.

## రామన్నపేటలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**రామన్నపేట అక్షిత ప్రతినిధి**



మండల కేంద్రంలో ఆంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఆంజనేయ స్వామి ఆలయంలో ఉదయం నుంచే భక్తులు స్వామిని దర్శించుకుని ఆకు పూజ చేసి హనుమాన్ విగ్రహానికి అభిషేకాలు, యజ్ఞాలను నిర్వహించారు. ఆలయ అర్చకులు నాగ సీతారామ శాస్త్రి ఆధ్వర్యంలో పూజలు జరిగాయి. ఈ పూజా కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు, మధ్యాహ్నం అన్నదానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో గోదాసు సుగ్రీవులు, లవణం ఉపేందర్, జెల్లా వెంకటేష్, కోట సుధాకర్, తమ్మిశెట్టి అంజయ్య, షీలా నాగభూషణం,కొత్తమాసు మధుసూదన్, కొత్తమాస్ నవీన్, కొంపెల్లి వెంకన్న, విరమణ వెంకటయ్య, కొమ్ము శేఖర్, బొడ్డు శంకరయ్య, వనం బిక్షం, కోట విజయ వెంకన్న, చంద్రగిరి సత్తయ్య, సోమ నరసింహ చారి, మునీశ్వర్, రాంబాబు, కేశవదాస్ ఉదయ్, లవణం సాయి, గంగాపురం శంకర్, మద్దెగల్ల కళ్యాణి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## స్వతంత్ర టీవీ ఉద్యోగులకు న్యాయం చేసిన టీయూడబ్ల్యూజే

– మూడు సార్లు యాజమాన్యంతో యూనియన్ నేత చర్చలు

– ఇవ్వాళ ఉద్యోగులకు జీతాలు పంపిణీ



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

స్వతంత్ర టీవీలో యాజమాన్యానికి, ఉద్యోగులకు మధ్య ఏర్పడిన అంతరాన్ని తొలగించి, ఉద్యోగులకు బకాయి ఉన్న జీతాలను ఇప్పించి, వారికి న్యాయం చేసింది తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే). వివరాల్లోకి వెళ్తే.... స్వతంత్ర టీవిలో పనిచేస్తున్న 42మంది ఉద్యోగులకు రెండు మూడు నెలల నుండి జీతాలు అందలేదు. దీంతో వారం రోజుల క్రితం బాధిత ఉద్యోగులు టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కే. విరాహత్ అలీని సంప్రదించి తమ గోడు వినిపించారు. దీనిపై ఆయన స్పందించి బంజారా హిల్స్ లోని స్వతంత్ర టీవీ కార్యాలయానికి వెళ్లి, సంస్థ యజమాని కృష్ణ ప్రసాద్ తో చర్చించారు. మొదటి రోజు చర్చ లు సఫలీకృతం కాలేదు. దీంతో మళ్ళీ ఇవ్వాళ ఆయన చైర్మన్ తో సమావేశమై ఎట్టకేలకు సమ స్యను పరిష్కరించారు. ఉద్యోగులందరికి బకాయి ఉన్న జీతాలను చెల్లించేందుకు యాజమాన్యం అంగీకరించడమే కాకుండా ఇవ్వాళ మొదటి దఫా చెక్కులను విరాహత్ అలీ సమక్షంలో అందించడం అభినందనీయం. రెండు మూడు నెలలుగా ఆర్థిక కష్టాల్లో ఉన్న తమకు అండగా నిలిచి, జీతాలు ఇప్పించిన టీయూడబ్ల్యూజే సంఘానికి బాధిత ఉద్యోగులు కృతజ్ఞతలు తెలిపారు.



## రోడ్డెక్కిన చిరు వ్యాపారులు

**తోపుడు బండ్లు, డబ్బా కోట్ల తొలగింపు కు నిరసన**







**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణంలోని ప్రధాన సాగర్ రోడ్డుపై ఉన్న తోపుడు బండ్లు, డబ్బా కోట్లను పోలీసులు తొలగించడాన్ని నిరసిస్తూ చిరు వ్యాపారులు గురువారం స్థానిక సాగర్ రోడ్డుపై పండ్లు, ఇతర సామాగ్రి పారబోసి రాస్తారోకో చేశారు. రాస్తా రోకోతో ఇరువైపుల కిలో మీటర్ వరకు వాహనాలు నిలిచి పోయాయి. ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఒన్, టూ టౌన్, రూరల్ ఇన్స్పెక్టర్లు మొతిరాం, సోమనర్సయ్య, పిఎస్సై ప్రసాద్, ఎస్ఐలు రాంబాబు, వెంకటేశ్వర్లు, ఎఎస్ఐలు చంద్రయ్య, మట్టయ్య, పోలీసు సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. ఈ సందర్భంగా చిరువ్యాపారులు మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా ఫుట్ పాత్ పై వ్యాపారాలు చేస్తూ జీవిస్తున్నామని ఆకస్మాత్తుగా తమ బండ్లు, డబ్బాలు తొలగించి రోడ్డు పాలు చేశారని ఆరోపించారు. ఎమ్మెల్యే, మున్సిపల్ కమిషనర్ రావాలని నినాదాలు చేశారు. మాజీ కౌన్సిలర్లు ఎండీ. జాని క్రికెటర్, ఎ.గిరిధర్, ఎస్కే జావేద్ లు ఆందోళనకారుల వద్దకు వచ్చి సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే బిఎల్ఆర్ తో మాట్లాడి పరిష్కరిస్తామనడంతో ఆందోళన విరమించారు.

## మావోయిస్టులపై కేంద్రం చట్ట వ్యతిరేకంగా వ్యవహరిస్తుంది

**మిరియాల వెంకన్నసర్పంచుల ఫోరం మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు**

**మునుగోడు, అక్షిత ప్రతినిధి:**



మావోయిస్టులను దొంగ ఎదురు కాల్పుల్లో బూటకం ఎన్కౌంటర్ల పేరుతో కాల్చి చంపటం చట్ట వ్యతిరేకం రాజ్యాంగ విరుద్ధం కేంద్ర ప్రభుత్వం మనదేశంలో రెండు వర్గాలుగా కొనసాగుతున్న ఒకటి దోపిడి వర్గం ఒకటి దోపిడీకి గురి అయ్యే వర్గం మావోయిస్టులు దోపిడీ గురి అయ్యే వర్గానికి మద్దతుగా పేద ప్రజలకు కార్మికులకు అన్యాయానికి గురి అయ్యే ప్రతి ఒక్కరికి అండగా తమ ప్రాణాలు లెక్కచేయకుండా పోరాడుతున్న మావోయిస్టులను పూటక ఎన్కౌంటర్ పేరుతో దొంగ ఎదురుకాల్పులతో కాల్చి చంపటం ఈ కేంద్ర ప్రభుత్వ అరాచకం ఇది ఈ ప్రభుత్వం దోపిడీకి నిలయంగా మారి ఈ దోపిడీని మావోయిస్టులు ఎదురు రాకుండా అడగకుండా ప్రశ్నించకుండా దొంగ ఎదురు కాపుల పేరుతో ఒక నిజాయితీగల మావోయిస్టులను కాల్చి చంపడం ఇంతకన్నా ఘోరమైన ప్రభుత్వం ఎక్కడ లేదు అదే విధంగా ప్రజలు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ఎండగట్టడానికి ప్రజలు సిద్ధం కాబోతున్నారు అవసరమైతే మావోస్తులకు అండగా ఉండాలని కోరుకుంటున్నా ఈ మధ్యకాలంలో ప్రజలలో మావోయిస్టులకు సానుభూతి చాలా పెరిగింది కావున ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం చేసి వారిని చర్చలు జరిపి భూటాఫ్ ఎన్కౌంటర్ ఆపాలని మునుగోడు మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు మిర్యాల వెంకన్న కేంద్ర ప్రభుత్వాన్ని కోరడమైనది.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com







# కేన్స్‌లో సిందూర్‌తో ఎలివేషన్ ఇచ్చిన ఐశ్వర్యరాయ్.. ప్రశంసిస్తున్న నెటిజన్స్

పహల్గాంలో ఉగ్రవాదులు అమాయకులైన 26 మంది పర్యాటకులని కాల్చి చంపిన విషయం తెలిసిందే. అయితే అక్కాచెల్లెమ్మల సిందూరం తుడిచేసిన ఉగ్రవాదుల గడ్డపై రక్త సిందూరం పారించేందుకే ఆపరేషన్ సిందూర్ పేరుతో దాడులు చేసింది. పాకిస్తాన్‌తో పాటు పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా చేసుకొని భారత్ క్షిపణులతో విరుచుకుపడింది. మొత్తం తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై దాడి చేసింది. ఆపరేషన్ సిందూర్ పేరుతో చేపట్టిన ఈ మిషన్‌కి మంచి సపోర్ట్ లభించింది. చాలా మంది సెలబ్రిటీలు కూడా ఈ ఆపరేషన్‌పై ప్రశంసల జల్లు కురిపించారు. అయితే మాజీ ప్రపంచ సుందరి ఐశ్వర్యరాయ్ తాజాగా తన సిందూర్‌ను ప్రత్యేకంగా ప్రదర్శించడం చర్చనీయాంశం అయింది. ఆపరేషన్ సిందూర్ తర్వాత ఐష్ కేన్స్‌లో తన సిందూర్‌ని హైలైట్ చేయడంపై నెటిజన్స్ ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. ఇండియా- పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో సిందూర్ ఆపరేషన్ ప్రత్యేకతను గుర్తు చేయడానికే ఐష్ ఇలా రెడీ అయ్యారని కొందరు విశ్లేషిస్తున్నారు. భారతీయత ఉట్టిపడేలా తెలుపు రంగు చీర, టిష్యూ డ్రేప్, మెడలో ముత్యాల హారాలు, మెరిసే సిందూరం..ఇలా సంప్రదాయబద్ధంగా కేన్స్‌లో రెడ్ కార్పెట్‌పై సందడి చేసింది ఐశ్వర్యరాయ్. 51 ఏళ్ల ఐశ్వర్యారాయ్ కోసం మనీష్ మల్హోత్రా చాలా శ్రమించి ఈ డిజైనర్ శారీని రెడీ చేసినట్టు తెలుస్తుంది. ఐష్ ఈ బనారసీ చీరలో తన దేశీగాళ్ లుక్‌ని ప్రదర్శించి అందరి మన్ననలు అందుకుంటుంది.



# దీపిక గొంతెమ్మ కోరికలు.. స్పిరిట్ టీంలోకి కొత్త భామ..!



డార్లింగ్ ప్రభాస్ వైవిధ్యమైన సినిమాలతో ప్రేక్షకులని అలరించే ప్రయత్నం చేస్తున్నారు. ప్రస్తుతం ఆయన ఖాతాలో అరడజనుకి పైగా ప్రాజెక్టులు ఉన్నాయి. మారుతితో రాజా సాబ్.. హను రాఘవపూడి దర్శకత్వంలో ఫౌజీ అనే సినిమా చేస్తున్నారు. ఈ సినిమాలు ఫినిష్ అయ్యాక సందీప్ రెడ్డితో 'స్పిరిట్' చిత్రం చేయనున్నారు. ఈ మూవీ పూర్తి అయ్యాక త నాగ్ అశ్విన్ తో కల్కి %-% 2 , ప్రశాంత్ నీల్‌తో సలార్ 2.. అలానే యంగ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మతో ఒక సినిమా చేయనున్నట్టు సమాచారం. అయితే ఈ ప్రాజెక్ట్‌లో సందీప్ రెడ్డి వంగాతో చేయనున్న ప్రాజెక్ట్‌పై అంచనాలు భారీగా ఉన్నాయి. ఈ చిత్రాన్ని సందీప్ ఏ జానర్‌లో తెరకెక్కిస్తాడా అని అందరు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ చిత్రంలో ప్రభాస్ పోలీస్ ఆఫీసర్‌గా కనిపించనున్నట్టు సమాచారం. ఇక ప్రభాస్‌కి జోడీగా దీపిక పదుకొనేని తీసుకోవాలని సందీప్ అనుకున్నాడట. అయితే ఆమె డిమాండ్లు కళ్లు బైర్లు కమ్మేలా ఉన్నాయని టాక్ వినిపిస్తోంది. సందీప్ వంగా దర్శకత్వం వహించనున్న %-%స్పిరిట్%-% కోసం దీపికని సంప్రదించగా, ఆమె భారీ పారితోషికంతో పాటు, పెద్ద మొత్తంలో షేర్ ని డిమాండ్ చేసిందని, పైగా 8 గంటలు మాత్రమే పనికి కేటాయిస్తానని కండీషన్స్ కూడా పెట్టిందని సమాచారం. అయితే ఇక్కడ మరో ట్విస్ట్ ఏంటంటే.. ఆమె ఇచ్చిన ఎనిమిది గంటలలో రెండు గంటలు జర్నీకే సరిపోతే మిగిలిన ఆరు గంటలు మాత్రమే సెట్స్‌లో ఉంటుంది.

# 'ఆర్‌సీ17' సన్నాహాల్లో..

రామ్‌చరణ్ ప్రస్తుతం పాన్ ఇండియా చిత్రం 'పెద్ది' షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. విలేజ్ స్పోర్ట్స్ డ్రామా ఇది. బుచ్చిబాబు సానా దర్శకుడు. ఇటీవల విడుదలైన గ్లింప్స్ సినిమాపై ఒక్కసారిగా అంచనాల్ని పెంచింది. ఈ సినిమా పూర్తయిన తర్వాత రామ్‌చరణ్–సుకుమార్ కాంబో సినిమా పట్టాలెక్కనుంది. ఏడాది క్రితమే ఈ సినిమా తాలూకు అధికారిక ప్రకటన వెలువడింది. అయితే ఇప్పటివరకు ఎలాంటి అప్‌డేట్ లేకపోవడంతో అసలు ఈ సినిమా ప్రీప్రొడక్షన్ ఎంతవరకు వచ్చింది? షూటింగ్ ఎప్పుడు మొదలవుతుంది? అంటూ అభిమానుల్లో చర్చ మొదలైంది. 'ఆర్‌సీ17' వర్కింగ్ టైటిల్‌తో తెరకెక్కనున్న ఈ సినిమా గురించి సుకుమార్ ఇంట్రెస్టింగ్ అప్‌డేట్ వెల్లడించారు. ఇటీవల తన స్వగ్రామానికి వెళ్లిన ఆయన 'ఆర్‌సీ17' గురించి మాట్లాడారు. తన తదుపరి సినిమా రామ్‌చరణ్‌తోనే ఉంటుందని, ప్రస్తుతం స్క్రిప్ట్ వర్క్ పూర్తి చేసే పనిలో ఉన్నామని, ప్రీప్రొడక్షన్ వర్క్ వేగంగా జరుగుతున్నదని తెలిపారు. దీంతో అభిమానులకు ఈ సినిమాపై ఓ క్లారిటీ వచ్చినైట్లైంది. 'రంగస్థలం' వంటి బ్లాస్‌బస్టర్ హిట్ తర్వాత సుకుమార్–రామ్‌చరణ్ కాంబోలో రాబోతున్న ఈ సినిమా పూర్వ నిర్మాణ దశలోనే ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నది. 'రంగస్థలం' తరహాలోనే పతాక స్థాయి భావోద్వేగాలను ఆవిష్కరిస్తూ, ఓ సంఘర్షణాత్మక కథతో దర్శకుడు సుకుమార్ ఈ సినిమాకు సన్నాహాలు చేస్తున్నారని తెలిసింది.



# ఎయిర్‌పోర్ట్‌లో జంటగా కనిపించిన నరేష్–పవిత్ర..

ఆ మధ్య నరేష్–పవిత్ర లోకేష్ జంట మీడియాలో ఎంత హంగామా చేశారో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. పవిత్రతో నరేష్ కొంతకాలంగా సహజీవనం చేస్తున్నారు. ఎక్కడికి వెళ్లిన జంటగా వెళుతున్నారు. ఎవరు ఏమి అనుకున్నా, తప్పుడు ప్రచారాలు చేసిన వారు లైట్ తీసుకున్నారు. నరేష్ మూడో భార్య పెద్ద హంగామా చేసిన కూడా నరేష్.. పవిత్రని వదిలి పెట్టలేదు. వారిద్దరు చక్కగా హ్యాపీ లైఫ్‌ని లీడ్ చేస్తున్నారు. అయితే సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే నరేష్ తాజాగా ఓ ఆసక్తికర విషయాన్ని తెలియజేశారు. తన ఎక్స్‌లో పవిత్రతో దిగిన ఫొటోని షేర్ చేస్తూ.. ఎవరో తెలియని మహిళ మాకు గిఫ్ట్ ఇచ్చి షాక్ అయ్యేలా చేసిందని అన్నారు.



# గ్లిజరిన్ లేకుండానే కన్నీళ్లొచ్చేవి!

'మళ్లీరావా' 'దేవదాస్' చిత్రాలతో తెలుగు ప్రేక్షకులు దగ్గరైంది ఆకాంక్ష సింగ్. ఓవైపు వెబ్ సిరీస్‌లలో బిజీ ఆర్టిస్టుగా ఉంటూ సినిమాల్లో కూడా రాణిస్తున్నదీ భామ. ఆమె కథానాయికగా నటించిన తాజా చిత్రం 'షష్టిపూర్తి' ఈ నెల 30న విడుదలకానుంది. రాజేంద్రప్రసాద్, అర్చన ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రానికి పవన్‌ప్రభ దర్శకుడు. రూపేష్ నిర్మాత. ఈ సందర్భంగా బుధవారం ఆకాంక్షసింగ్ విలేకరులతో సినిమా విశేషాలను పంచుకుంది. తల్లిదండ్రుల గొప్పతనాన్ని, వారి త్యాగాన్ని తెలియజెప్పే ఈ చిత్రాన్ని కుటుంబ సమేతంగా చూడాలని కోరింది.






Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY



# తెలంగాణ దిక్సూచి

శుక్రవారం, 23 మే 2025 పేజీలు : 8

## చిన్న ముత్తయ్య చిత్రపటానికి నివాళులు



వార్త 8లో

# చేయూత సక్రమంగా చేరాలి

### అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం చేయూత పదం కింద పంపిణీ చేస్తున్న పెన్షన్లలో ఎలాంటి అక్రమాలు చోటు చేసుకో కూడదని, ఒకవేళ ఎవరైనా అక్రమాలకు పాల్పడినట్లు దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరించారు.



వార్త 2లో



## శ్రీరామ కళ్యాణ కానుక పంపిణి

వార్త 8లో




## మొక్కల పరిరక్షణకు మహిళలు సహకరించాలి

వార్త 8లో

## నూతన ఎమ్మార్వోను కలిసిన కాంగ్రెస్ నాయకులు

చేర్యాల, అక్షిత ప్రతినిధి: సిద్దిపేట జిల్లా చేర్యాల మండల తహసిల్దార్ కార్యాలయానికి ఇటీవల నూతనంగా బదిలీపై విచ్చేసి పదవి బాధ్యతలు చేపట్టిన నూతన తహసిల్దార్ దిలీప్ నాయక్ ని, చేర్యాలకు వచ్చిన సందర్భంగా గురువారం చేర్యాల మండల కాంగ్రెస్ నాయకులు దిలీప్ నాయక్ ఎమ్మార్వో ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించడం జరిగింది. ఎమ్మార్వో ను కలిసిన వారిలో జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అందె నాని బాబు, నాయకులు బరిగే వేణు, గదరాజు సురేందర్, తదితరులు ఉన్నారు.



# వంటింటికే పరిమితమవ్వద్దు

### మహిళా సమాఖ్య, సిపిఐ నాయకులు దుర్గమ్మ, పద్మ, బంటు




వార్త 2లో



## హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ శ్రేణులు....

వార్త 8లో

# చేయూత సక్రమంగా చేరాలి

## అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం చేయూత పదం కింద పంపిణీ చేస్తున్న పెన్షన్లలో రెండుసార్లు పరిశీలించి ఆన్లైన్ లో జాబితా నుండి తొలగించాలని, ఒకవేళ ఇతర ప్రాంతాలకు వలస వెళ్లినట్లు ఉంటే స్పష్టంగా పేర్కొనాలని ఆదేశించారు. జిల్లాలో సుమారు 29 వేల పెన్షన్లు శాశ్వతంగా వలస వెళ్లిన వారి జాబితాలో ఉన్నాయని, వాటన్నింటిని గత నెల నుండి క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి చనిపోయిన,వలస వెళ్లిన పేర్లను తొలగించడం, చనిపోయిన వారి స్థానంలో వారి భార్య లేదా భర్తకు పెన్షన్ ఇవ్వడం వంటివి చేసిన తర్వాత ఈ సంఖ్య రెండువేలకు వచ్చిందని కలెక్టర్ తెలిపారు. ఈ వివరాలన్నింటినీ ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు ఎప్పటికప్పుడు ఆన్లైన్లో అప్డేట్ చేయాలని ఆదేశించారు.గ్రామాలలో తప్పనిసరిగా మరణ రిజిస్టర్ ను నిర్వహించాలని చెప్పారు. రానున్న మూడు రోజులు రాష్ట్రంలో వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో పంచాయతీ



ఎలాంటి అక్రమాలు చోటు చేసుకోకూడదని, ఒకవేళ ఎవరైనా అక్రమాలకు పాల్పడినట్లు దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరించారు.గురువారం నల్గొండ జిల్లా, మిర్యాలగూడ కళాభారతిలో చేయూత పథకం పై నిర్వహించిన డివిజన్ స్థాయి సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ రకాల పెన్షన్లకు సంబంధించి ఎంపీడీవోలు, పంచాయతీ సెక్రటరీల లాగిన్లలో ఉన్న వివరాలను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని ఆదేశించారు. అనారోగ్యం కారణంగా మంచానికి పరిమితమైన వారు, వివిధ కారణాలతో బయోమెట్రిక్ పడని వారికి మాత్రమే పంచాయతీ కార్యదర్శులు వారి బయోమెట్రిక్ ద్వారా పెన్షన్లు చెల్లించాలని, శాశ్వతంగా వలస వెళ్లినవారు, ఇతరుల పెన్షన్లను పి ఎస్ ల బయోమెట్రిక్ ద్వారా పెన్షన్లను డ్రా చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మూడు నెలలకు మించి శాశ్వతంగా వలస వెళ్లినవారు, అలాగే చనిపోయిన వారు ,ఇతర కేసులకు సంబంధించిన పూర్తి వివరాలను ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆన్లైన్లో అప్డేట్ చేయాలన్నారు. ప్రత్యేకించి వృద్ధాప్య పెన్షన్లలో చనిపోయిన వారి పేర్లను ఒకటికి కార్యదర్శులు పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, రానున్న సీజన్లో వనమహోత్సవం కింద మొక్కలు నాటేందుకు స్థలాలను గుర్తించడంతో పాటు, మొక్కలను పెంచాలని,ఇందుకు సంబంధించి 2025- 26 సంవత్సరానికి గాను కార్యచరణ ప్రణాళిక రూపొందించి సమర్పించాలని ఆదేశించారు. నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లకు టాయిలెట్లను మంజూరు చేయడం జరుగుతుందని, అలాగే ప్రతి ఇంట్లో, ప్రతి ప్రభుత్వ సంస్థలో సోక్ పిట్ నిర్మాణం జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు .ఈ అవగాహన సదస్సులో చేయూత పెన్షన్ల అర్హత ,నియమ నిబంధనలు ,పెన్షన్ల పంపిణీలో పంచాయతీ కార్యదర్శుల పాటించాల్సిన నియమాలు, ఆథెంటికేషన్, తదితర అంశాలపై శిక్షణ ఇవ్వడం జరిగింది.ఇన్చార్జి రెవెన్యూ అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్,డిఆర్ డి ఓ శేఖర్ రెడ్డి, రాష్ట్ర సెర్ప్ కార్యాలయ సోషల్ సెక్యూరిటీ పెన్షన్ల పంపిణీ సంచాలకులు గోపాలరావు, ఇన్చార్జి జెడ్పి సీఈఓ శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.



# వంటింటికే పరిమితమవ్వద్దు

### మహిళా సమాఖ్య, సిపిఐ నాయకులు దుర్గమ్మ, పద్మ, బంటు

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మహిళలు వంటింటికే పరిమితం కాకుండా నేడు చైతన్యమైన సమాజం కోసం సంఘటితమై మహిళల పట్ల జరుగుతున్న దాడులను ఎదిరించేందుకు పోరాట మార్గం లో నడుచుకోవాలని భారతీయ మహిళా సమైక్య నియోజకవర్గ అధ్యక్షురాలు దాసర్ల దుర్గమ్మ ప్రధాన కార్యదర్శి ఎర్రబోతు పద్మ అన్నారు. గురువారం మిర్యాలగూడ కేంద్రంలోని ఎన్ఎస్పి క్యాంపు సిపిఐ కార్యాలయంలో నియోజకవర్గ మహిళా సమైక్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మహిళా సమైక్య అధ్యక్షురాలు దాసర్ల దుర్గమ్మ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మహిళలను ఉద్దేశించి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన అన్ని హామీలను భేషరతుగా అమలు చేయాలని వారు అన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో మహిళలలపై అనేక దాడులు చేస్తూ అత్యాచారాలకు గురైన అన్నారు. నియోజకవర్గ మహిళా సమాఖ్య అధ్యక్షులు దాసర్ల దుర్గమ్మ, ప్రధాన కార్యదర్శి ఎర్రబోతు పద్మ మాట్లాడుతూ భారతీయ మహిళా సమైక్య గ్రామ గ్రామాన మహిళలను చైతన్యం చేసినందుకు కృషి చేస్తుందని అందుకు మహిళలు సహకరించాలని కోరారు. 75 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో స్త్రీ జాతిని ఇంకా అవమానాలకు గురి చేస్తూ మానభంగం, అత్యాచారాలు చేసి చంపడం ఘోర%శీ% అన్నారు. మహిళలు తలుచుకుంటే ప్రభుత్వాలు కూలిపోవడం ఖాయమని గ్రామాలలోనే మహిళలు సంఘటితం కావాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు స్వేచ్ఛ స్వతంత్రాలు రక్షణ చట్టాలు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో టౌన్ కార్యదర్శి ఎస్కె షమీం, సహాయ కార్యదర్శి ఎర్రమధ సులోచన, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ గుమ్మకొండ అంజమ్మ, కార్యవర్గ నాయకురాలు మచ్చ శైలజ, దామరచర్ల సిపిఐ సహాయ కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.

# స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా కమిటీ ఎన్నిక

**-జిల్లా అధ్యక్షుడిగా మారగాని లక్ష్మీనారాయణ**

**-కార్యదర్శిగా కోనేసి శ్రావణి నాయుడు**

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ప్రత్యేక విద్య ఉపాధ్యాయుల సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా మారగాని లక్ష్మీనారాయణ కార్యదర్శిగా కోనేసి శ్రావణి నాయుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం జిల్లా కేంద్రంలో ఓ ప్రైవేట్ పాఠశాలలో జరిగిన ప్రత్యేక ఉపాధ్యాయుల సమావేశంలో జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ ప్రత్యేక ఉపాధ్యాయులకి ప్రభుత్వం నుంచి రావాల్సిన సదుపాయాలు హక్కుల సాధనకై కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం శివకుమార్ టీ రవికుమార్ కోశాధికారి వై సూరయ్య ఉపాధ్యక్షులు వి వీరన్న సంయుక్త కార్యదర్శి పి నరేష్ గౌరవ సలహాదారులు ఇ నరేష్ ఎం కృష్ణయ్య ఎన్ మహేష్ ఎం చంద్రావతి ఇతర ప్రత్యేక విద్య ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





# ఈనెల 30 నుంచి ప్రారంభం కానున్న యువ చైతన్య సైకిల్ యాత్రను జయప్రదం చేయండి

-డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్

-చెడు వ్యసనాలు వద్దు ఉద్యమాలే ముద్దు అంటూ నిరుద్యోగ సమస్యపై పోరాడుదాం

-డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

గంజాయి డ్రగ్స్ మాదిక ద్రవాలు నిర్మూలించాలని యువత ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఈ నెల 30 నుంచి భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగే యువ చైతన్య సైకిల్ యాత్రను జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్ పిలుపునిచ్చారు.ఖమ్మం సుందరయ్య భవనంలో డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షుడు మద్దాల ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్ మాట్లాడుతూ నేడు దేశంలో రాష్ట్రంలో యువత మొత్తం గంజాయి డ్రగ్స్ మాదిక ద్రవ్యాల చెడు వ్యసనాలు వైపు కొట్టుకుపోతున్నదని ఆరోపించారు ఈ మాదిక ద్రవ్యాల వల్ల యువత ఆరోగ్యాలు మొత్తం దెబ్బతింటున్నాయని యువత గంజాయి డ్రగ్స్ చెడు వ్యసనాలకి బానిస కావద్దని ఉద్దేశంతో యువతను చైతన్యవంతం చేయడం కోసమే ఈ సైకిల్ యాత్ర నిర్వహిస్తున్నామని అదేవిధంగా దేశంలో రాష్ట్రంలో జిల్లాలు నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉందని పని చేసుకోవటానికి ఉపాధి లేక యువత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు ఆన్‌లైన్ బెట్టింగు నిషేధించాలని ఎటువంటి షరతులు లేకుండా నిరుద్యోగ యువతకి రాజీవ యువ వికాసం ద్వారా లోన్లు ఇవ్వాలని కేంద్ర రాష్ట్ర ఖాళీగా ఉన్న ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇవ్వాలని నిరుద్యోగ యువకులకు నిరుద్యోగ భృతి 10000 ఇవ్వాలని డిమాండ్ స్థానిక పరిశ్రమలు స్థాపించి స్థానిక యువతకి ఉద్యోగాలు కల్పించాలని ప్రభుత్వ విద్యాసంస్థలు మౌలిక సదుపాయాలు కల్పించాలని ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్లతో జిల్లా వ్యాప్తంగా సైకిల్ యాత్ర నిర్వహిస్తున్నామని ఈ సైకిల్ యాత్రలో యువత పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల రమేష్ జిల్లా సహాయ కార్యదర్శి సత్తెనపల్లి నరేష్ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం వీరబాబు జిల్లా నాయకులు రావులపాటి నాగరాజు శ్రీలత శ్రావణి శైలజ రమ్య తదితరులు పాల్గొన్నారు.

# బైక్ యాక్సిడెంట్‌లో ఒకరు మృతి..



**నంగునూర్, అక్షిత ప్రతినిధి**

నిన్న సాయంత్రం రాజగోపాల్పేట గ్రామానికి చెందిన కొక్కొండ జగదీశ్వర్ చారీ తండ్రి నరసింహా చారి తన యొక్క గ్లామర్ 2 వీలర్ బైక్ పైన తన ప్రైవేట్ డ్యూటీ ముగించుకొని సిద్దిపేట నుండి రాజగోపాల్పేట వైపు వస్తుండగా సురభి కాలేజ్ చౌరస్తా దాటిన తర్వాత ముండ్రాయి గ్రామ శివారులోని శ్రీనివాస ఆగ్రో రైస్ మిల్ వద్ద సిద్దిపేట హుస్నాబాద్ రోడ్డుపైన జగదీశ్వర్ కంటే ముందుగా వెళుతున్న తత్తరి యాదగిరి తండ్రి కనకయ్య తన భార్య తో గ్లామర్ బైక్ పై వెళుతుండగా వెనుక నుండి జగదీశ్వర్ అతివేగంగా జాగ్రత్తగా వచ్చి వెనకాల వైపు నుండి టక్కరవ్వడం తో ఎగిరి రోడ్డుపైన పడడంతో జగదీశ్వర్ కి తలకి తీవ్ర గాయం కాగా వెంటనే 108లో సిద్దిపేట ఏరియా హాస్పిటల్ కి తరలించగా రాత్రి 08:18 నిమిషాలకు చనిపోయినట్టు డ్యూటీ డాక్టర్ నిర్ధారించినారని అతని తల్లి భాగ్యలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ట్రైనీ ఎస్ఐ సౌజన్య తెలిపారు.

# గుర్తింపు లేని పాఠశాలలకు నోటీస్‌లు అందజేత

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

సిద్దిపేట జిల్లా చేర్యాల పట్టణంలో ప్రభుత్వ గుర్తింపు లేకుండా ప్రచారం నిర్వహిస్తున్న శ్రీ చైతన్య పాఠశాలకు మరియు ప్రైవేటు ఓకులే పాఠశాలలో (సిబిఎస్ఈ) గుర్తింపు లేనప్పటికీ, తప్పుడు ప్రచారం నిర్వహిస్తున్న ఆ పాఠశాలకు కూడా గురువారం నోటీసులు అందజేసినట్లు స్థానిక మండల విద్యాశాఖ అధికారి రచ్చకిష్టయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా అనుమతి పొందని పాఠశాలలో పిల్లలను చేర్పించే మోసపోవద్దని తల్లిదండ్రులకు సూచించారు.



# గుండ్రపల్లిలో ముత్యాలమ్మ కోలాటం బృందానికి

- డ్రెస్ కోడ్ తో చీరల పంపిణీ చేసిన

- బిఆర్ఎస్ మండల పార్టీ యువజన అధ్యక్షులు ఉజ్జిని అనిల్ రావు

**చండూరు, అక్షిత న్యూస్:**

చండూరు మున్సిపాలిటీ పరిధిలోని గుండ్రపల్లి గ్రామంలో నూతనంగా నేర్చుకుంటున్నటువంటి ముత్యాలమ్మ కోలాటం బృందానికి తన సొంత ఖర్చులతో 21 మందికి వాళ్లు ఎక్కడికైనా ఎక్కడ ప్రోగ్రాం చేసినా వాళ్లకు గుర్తింపు ఉండాలని ఆలోచించి అందరికీ డ్రెస్ కోడ్ ఉంటే వీళ్ళని ఒక కళాకారులుగా భావించి వాళ్ళ శ్రమను గుర్తిస్తారని ఆలోచించి డ్రెస్ కోడ్ ఇప్పించిన బిఆర్ఎస్ చండూరు మండల పార్టీ యువజన అధ్యక్షులు ఉజ్జిని అనిల్ రావు వారి ఆదేశానుసారంగా గురువారం బిఆర్ఎస్ గుండ్రపల్లి గ్రామ శాఖ యూత్ అధ్యక్షులు కురుపాటి లింగస్వామి ఆధ్వర్యంలో కోలాట బృందానికి డ్రెస్ కోడ్ తో చీరల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కురుపాటి నగేష్, తరి సురేష్, ముసుకు భూపాల్ రెడ్డి, దామెర అనిల్, ఎలువర్తి మహేష్, పొంగువాల రమేష్, కురుపటి నవీన్ కురుపాటి నాగరాజు, కురుపాటి శంకర్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించడం పట్ల హర్షం

## కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు - మహదేవుని శ్రీనివాస్



**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

తెలంగాణ రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం పట్ల కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంబంధిత శాఖ మంత్రి సీతక్కకు ఆయన కాంగ్రెస్ పార్టీ తరపున ధన్యవాదాలు తెలిపారు. సర్పంచుల పదవీకాలం మూడు సంవత్సరాల ముందు నుండి బిల్స్ రాక చాలా ఇబ్బంది పడ్డారని గత ప్రభుత్వంలో స్థానిక సంస్థలకు గౌరవం లేకుండా ఇష్టానుసారంగా ఎప్పుడు చూసినా ఎస్టిఓ ఫ్రీజింగ్ మాత్రమే ఉండేదని చాలా ఇబ్బంది పడ్డ సర్పంచులకు ఈ ప్రభుత్వం ఊరటనిస్తూ 153 కోట్ల రూపాయలను విడుదల చేసిందనిఅన్నారు. దాదాపు పదివేల పెండింగ్ బిల్లులను క్లియర్ చేసినట్లు మహదేవుని శ్రీనివాస్ తెలిపారు. గ్రామ స్వరాజ్యం బలపడే విధంగా గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించి ఎంతో ఊరటను ఇచ్చారని ఈ సందర్భంగా కొనియాడారు. గత ప్రభుత్వంలో సర్పంచుల పదవీ కాలానికి మూడు సంవత్సరాల నుండి అనేక ఇబ్బందులకు గురిచేసారని కొంతమంది సర్పంచులు ఆత్మహత్యలకు కారణమయ్యారని గత ప్రభుత్వాన్ని విమర్శించారు. ఎన్నో సందర్భాల్లో మాజీ సర్పంచులు తమ గోడు ఆవేదన నిత్యం వెల్లబోసుకునే వారని కాంగ్రెస్ ప్రభుత్వం వారి బాధలను అర్థం చేసుకొని నిధులు విడుదల చేసిందని మహదేవుని శ్రీనివాస్ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,మరియు కొమ్మూరి ప్రతాపరెడ్డి డిసిసి అధ్యక్షులు జనగాంఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

# బల్దియా కమీషనర్ ఆర్డర్ను బేఖాతర్ చేస్తున్న ఎస్.ఆర్.పి వ్యవస్థ..

**హైదరాబాద్ అక్షిత ప్రతినిధి..**

వివరాల్లోకి వెళ్తే బల్దియాలోని అన్ని ముఖ్యమైన విభాగాల్లో శానిటేషన్ విభాగం కూడా ఒకటి. పరిశుభ్రం చేసే వారిని పర్యవేక్షించేందుకు బల్దియాలో సుమారు 14 మందికి కలిపి ఒక ఎస్. ఎఫ్ ఏ, ఆ పైన ఎస్ ఎస్, ఏ ఎం వో హెచ్ , డి సి, జడ్ సి, బల్దియా కమీషనర్ ఉంటారు. కానీ ఈ శానిటేషన్ విభాగం లో బల్దియా లో ఎక్కడ లేని ఎస్. ఆర్ పి వ్యవస్థ పూర్వ శేరిలింగంపల్లి జోన్ పరిధిలో ఉంది. వీరికి బయో మెట్రిక్ అటెండెన్స్ ఉండదు. ఎప్పుడైనా రావొచ్చు, పోవచ్చు. ఈ ఎస్. ఆర్. పి వ్యవస్థ అంటేనే అవినీతికి మారుగా పేరు గాంచింది. వీరు ఎస్ ఎస్, ఎ ఎం వో హెచ్ కి మరియు ట్రేడర్స్ కి మధ్య వారధి గా ఉంటూ ట్రేడ్ లైసెన్స్ రూపంలో డబ్బులు వసూలు చేయడమే వారి ప్రధాన ఉద్యోగం. చందానగర్ సర్కిల్ లో అయితే ఏకంగా ఫైన్ బుక్ వారి దగ్గరే ఉంటుంది. ఈ మధ్యనే వారు చేసే అవినీతి బయట పడి బల్దియా కమీషనర్ వారిని ఫిబ్రవరి 23 న



ఎస్. ఎఫ్. ఎ లు గా మార్చడం జరిగింది. కానీ ఇప్పటివరకు వారు ఎస్ ఎఫ్ ఎ లు గా ఒక్కరోజు కూడా బయో మెట్రిక్ మిషన్ లో అటెండెన్స్ వేయలేదు. అంటే వారికి కమీషనర్ సార్ ఆర్డర్ అంటే కూడా లెక్కే లేదు. వారి అవినీతి సొమ్ముతో ఎవరినైనా మభ్య పెట్టగలం అనేది వారి ధీమా. ఒక్కసారి ఈ విషయం పై ఆలోచన చేయగలరు అని లిఖిత పూర్వకంగా లేఖను నగర మేయర్ గద్వాల విజయ లక్ష్మి కి అందించి ఎస్.ఆర్.పి లను వెంటనే ట్రాన్స్ఫర్ చేయాలని గ్రేటర్ హైదరాబాద్ మహానాడు ప్రెసిడెంట్ గిరిజ శంకర్ డిమాండ్ చేసారు.

# శ్రీ పార్వతి సమేత రామ లింగేశ్వర స్వామి ఆలయ ధ్వజ స్తంభ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:-**

తిరుమలగిరి మండలం గుండె పురి గ్రామంలో శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి ఆ లయంలో గురువారం నాడు ధ్వజ స్తంభ ప్రతిష్ట కార్యక్రమం లో పాల్గొన్న తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్. ఈ సందర్భంగా డప్పు చప్పు లతో ఒ గ్గుగుడోలు వాయిద్యాలతో మంగళ హారతులతో మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ కు స్వాగతం పలికిన గుండె పురి గ్రామ ప్రజ లు. ఈ సందర్భంగా తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ పాడి పంటల తో సుఖ సంతోషాలతో ఉండాలని ధ్వజ స్తంభ ప్రతిష్ట కార్యక్రమంతో గ్రామ ప్రజలందరికీ శుభం కలగాలని శ్రీ పార్వతి సమేత రామ లింగేశ్వర స్వామి కరుణా కటాక్షం గుండె పురి గ్రామ ప్రజలకు ఎల్ల ఎప్పటికి ఉండాలని డాక్టర్ గాధరి కిశోర్ కుమార్ అన్నారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ తిరుమలగిరి మండల అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్ రెడ్డి, మాజీ యం పి పి కొమ్మినేని సతీష్, శోభన్ బాబు,కే.బాబు,తెలంగాణ రాష్ట్ర ఉద్యమ గాయకులు మద్దెల సందీప్, పాలకుర్తి శ్రీకాంత్, పాను గంటి నరసింహారెడ్డి, పాలకుర్తి ఉపేందర్, పాక వెంకన్న, మన్నూరు వెంకన్న, అవిరబోయిన సైదులు, పాలకుర్తి లాలు, కొమ్ము బిక్షం, బలిక నగేష్, పేరమండ్ల జానీ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ ప్రమాదంలో యువకుడు మృతి...?

### విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం... గ్రామపంచాయతీ అసమర్ధత... ఇంటి యజమాని అసమర్థత... గ్రామస్తుల ఆగ్రహం...!!!!

**జనగామ/ బచ్చన్నపేట, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం గోపాల్ నగర్ గ్రామంలో 33/11 కెవి విద్యుత్ వైర్ల ప్రమాదంలో ముషీరాబాద్ కు చెందిన అసద్ (17) అనే వ్యక్తి మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే బచ్చన్నపేట మండల కేంద్రానికి చెందిన ఎండి జమాల్ (పాత ఇనుప సామాను షాప్)... వద్ద ఉన్న ఇంటికి వచ్చి స్నానం కోసం అక్క కూతురి వివాహానికి వచ్చి తన ఇంటి పై ఉన్న వాటర్ ట్యాంకులో నీరు రాకపోవడంతో... ఉన్నాయా లేదా



చూసేందుకు వెళ్లి పైన ఉన్న 33/11 కె.వి కరెంటు వైర్ తగలడంతో... అక్కడికక్కడే మృతి చెందాడు. 33/11 కెవి విద్యుత్తు లైను ప్రమాదకరంగా ఉందని గత కొన్ని సంవత్సరాలుగా విద్యుత్ అధికారులకు ప్రజా ప్రతినిధులకు గోపాల్ నగర్ గ్రామ నిరుపేద ప్రజలు ఎన్నిసార్లు చెప్పినా ఎవరూ పట్టించుకోలేదని అన్నారు...? నాడు ప్రజా పాలనలో దరఖాస్తు అధికారులకు విన్నవించుకున్న... తొలగించాలి అంటే మూడు లక్షల 22 వేల రూపాయలు ఇస్టిమేషన్కు ఖర్చు అవుతుందని అన్నారు. డబ్బులను ఇచ్చుకునే పరిస్థితిలో ఇక్కడి కాలనీవాసులు అంత డబ్బు కట్టలేక కరెంటుతో భయపడుతూ జీవనం జీవనం సాగిస్తున్నామన్నారు. కొత్తగా బిల్డింగ్ కడుతున్న జమాల్ ఇంటిపై కరెంటు వైర్లు ఉన్న గ్రామపంచాయతీ పర్మిషన్ ఎలా ఇచ్చిందని...? ప్రమాదం అని తెలిసినా జమాల్ ఇల్లు కట్టకుండా ఉండేదని...? ప్రమాదం ఉన్న పలుమార్లు కాలనీవాసులు విద్యుత్తు అధికారులను సంప్రదించిన పట్టించుకో కపోవడం వల్ల ఒక యువకుడి ప్రాణం పోయిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ఎస్సై ఎస్.కె హామీద్. ట్రైనింగ్ ఎస్ఐ గోవర్ధన్ పోలీస్ సిబ్బంది సంఘటన స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జనగామ ఏరియా హాస్పిటల్ తరలించి...కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# తెలంగాణకు జీవనాడి కాళేశ్వరం ఇది దేశానికే గర్వకారణం

-మాజీ ఎంపీ నామ

-రైతన్నల కడగండ్లు తీర్చిన కాళేశ్వరం

-రాజకీయ కక్షతోనే కేసీఆర్ పై కుట్రలు

ఖమ్మం /అక్షిత బ్యూరో :



కాళేశ్వరం ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల సాగునీటి పథకమని, దీని నిర్మాణంలో అక్రమాలు జరిగాయనే నిందారోపణలతో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు నోటీసులు జారీ చేయడం రాజకీయ కక్ష సాధింపులో భాగమేనని బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు అన్నారు. దేశానికి గర్వకారణంగా తెలంగాణ రాష్ట్రానికి జీవనాడిగా నిలిచిన ఈ ప్రాజెక్టు లక్షల ఎకరాల బీడు భూములకు సాగునీరందించి వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడమే కాక ప్రజల దాహార్తి తీర్చిన ప్రాజెక్ట్ కాళేశ్వరం అని నామ వివరించారు. కేసీఆర్ దూరదృష్టితో నిర్మించిన కాళేశ్వరం ఎత్తిపోతల పథకం కేంద్ర ప్రభుత్వం నుండి అన్ని అనుమతులు సాధించి భారత దేశ నీటి పారుదల రంగంలో సరికొత్త రికార్డులు సృష్టించిందన్నారు. దీని వల్ల భూగర్భ జలాలు పెరగడంతో రైతులు మూడు పంటలు సాగుచేసే స్థితికి చేరుకున్నారన్నారు. ఈ ప్రాజెక్టు విశిష్టత గురించి తాను పలుమార్లు 17వ లోక్ సభ లో మాట్లాడటం జరిగిందని, దీనికి జాతీయ హోదా కల్పించి నిధులు కేటాయించాల్సిన అవసరం గురించి వివరించానని ఒక ప్రకటనలో నాగేశ్వరరావు పేర్కొన్నారు. దేశంలో నీటి కొరత రాకుండా నదుల అనుసంధానం విషయంలో జాతీయ స్థాయిలో ఒక విధానాన్ని తీసుకురావాలని తాను కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన విషయాన్ని ఈ సందర్భంగా నామ గుర్తు చేశారు. రైతన్నల కడగండ్లు తీర్చిన కాళేశ్వరం ప్రాజెక్ట్ సృష్టికర్త కేసీఆర్ పాలనలో రాష్ట్రం సాధించిన అభివృద్ధిని తక్కువచేసే ప్రయత్నాలు కుట్రలను ప్రజలు ఏ మాత్రం అంగీకరించరని ఆయన స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఇప్పుడు ఇక ముందు కూడా తెలంగాణ రాష్ట్రానికి ప్రజలకు గర్వ కారణంగా నిలుస్తుందని నామ నాగేశ్వరరావు వివరించారు.

# అణగారిన వర్గాల తొలి వైతాళికుడు భాగ్యరెడ్డి వర్మ

## -ఎస్ ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్.

దుబ్బాక అక్షిత ప్రతినిధి:

భారతదేశ చరిత్రలో అణగారిన వర్గాల కోసం నిరంతరం కృషి చేసిన తెలంగాణ తొలి దళిత కిరణం భాగ్యరెడ్డి వర్మ అని సోషల్ రిఫార్మేషన్ ఫౌండేషన్ అధ్యక్షులు, సామాజిక ప్రజా సేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ అన్నారు. గురువారం రాయపోల్ మండలం కేంద్రంలో భాగ్యరెడ్డివర్మ 137 వ జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమ సమాజ నిర్మాణం కోసం కృషి చేస్తూ తోటి సమాజంతో ఆత్మగౌరవంగా జీవించడానికి నడుం బిగించిన మహనీయులు భాగ్యరెడ్డి వర్మ అన్నారు. సామాజిక న్యాయం కోసం తొలి పునాది రాయి వేసి తన ఉద్యమాన్ని దేశవ్యాప్తంగా ప్రచారం చేసిన మహా నాయకులు, హైదరాబాద్ దక్కన్ పీఠభూమి పుత్రుడు తొలి దళిత కిరణ మాదిరి భాగ్యరెడ్డి వర్మ అన్నారు. హైదరాబాద్ లోని ఇసామియ బజార్ లో మాదరి రంగమాంబ- వెంకయ్యలకు 22 మే 1888 లో భాగ్యరెడ్డి వర్మ జన్మించారు. ఆయన దళిత అణగారిన వర్గాల తొలి సూర్యుడై ఆత్మగౌరవ పోరాటానికి పునాది వేశారు. దేశంలో అణగారిన వర్గాల సమానత్వం కోసం వివిధ ప్రాంతాలలో పోరాటాలు చేస్తున్న మహాత్మ జ్యోతిరావు పూలే, నారాయణ గురు, పెరియార్ రామస్వామి,డా. బి. ఆర్. అంబేద్కర్ వంటి మహనీయులతో కలిసి పని చేసిన గొప్ప నాయకుడు భాగ్యరెడ్డి వర్మ అన్నారు. దళితుల కోసం పని చేస్తూనే సమాజంలో దురాచారాలైన మద్యపాన నిషేధం,బాల్య వివాహాల వ్యతిరేక పోరాటం,జోగిని వ్యవస్థ రద్దు చేయాలని, సమాజంలో మూఢనమ్మకాలు తొలగించడానికి ఆయన వంతు కృషి చేశారు. ప్రధానంగా నిజాం ప్రభుత్వ హాయంలో ఉర్దూ మీడియం పాఠశాలలు ఉన్న సమయంలో బాలికల కోసం ప్రత్యేకంగా 1924 వ సంవత్సరంలో 26 తెలుగు మీడియం పాఠశాలలో ప్రారంభం చేసిన గొప్ప త్యాగశీలి మాధురి భాగ్యరెడ్డి వర్మ అన్నారు. నేటి దళిత, బహుజనుల అందరూ ఆయన ఆశయాలను కొనసాగించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ రిఫార్మేషన్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి జర్నలిస్ట్ పుట్ట రాజు, కోశాధికారి మహమ్మద్ ఉమర్, ఇమ్రాన్, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.



# హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

## సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్




చేర్యాల, అక్షిత ప్రతినిధి:

అన్ని రంగాలలో పని చేస్తున్న కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి కార్మిక వర్గాన్ని ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ అన్నారు. గురువారం చేర్యాల మండలంలోని రాంపూర్ గ్రామ శాఖ సీపీఐ 2వ మహాసభకు బండారి సిద్దయ్య అధ్యక్షతన నిర్వహించగా ఈ సభకు అందె అశోక్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. అన్ని రంగాలలో పనిచేస్తున్న హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయకపోవడం వల్ల కార్మికులకు భద్రత కరువైందని, కష్టాన్ని నమ్ముకుని ప్రజా పంపిణీ వ్యవస్థను ముందుకు తీసుకు పోవడంతో హమాలీ కార్మికుడే కీలకమని అన్నారు. కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు కోసం ఏఐటీయూసీ దేశ వ్యాప్తంగా పోరాడుతుందని, శ్రమజీవులకు ఏ కష్టం వచ్చినా కష్ట జీవుల కమ్యూనిస్టు పార్టీగా సీపీఐ నాటి నుండి నేటి వరకు అండగా నిలబడుతూ 100సంవత్సరాల చరిత్ర కలిగిన గొప్ప పార్టీ సీపీఐ అని అన్నారు. విద్యార్థి, యువజన, కార్మిక, కర్షకులు ఎదుర్కొంటున్న అనేక సమస్యపై ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలుస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతుందన్నారు. గ్రామంలో ఉన్న బీటీ రోడ్డు ధ్వంసమై ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ ప్రమాదాలకు గురైన అనేక సంఘటనలు ఉన్నాయన్నారు. ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఆకునూర్ నుండి రాంపూర్, నర్సాయపల్లి వయా చేర్యాల వరకు డబుల్ బీటీ రోడ్డు మరియు రాంపూర్ నుంచి కొత్త దొమ్మాట క్రాస్ రోడ్డు వరకు బీటీ రోడ్డు నిర్మించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గ్రామానికి ఉదయం సాయంత్రం పూట బస్సు సౌకర్యం కల్పించాలని అధికారులను కోరారు. రాంపూర్ గ్రామ శాఖ కమిటీ ఎన్నిక సీపీఐ గ్రామ కార్యదర్శిగా బండారి నర్సయ్య, సహాయ కార్యదర్శులుగా మలిపెద్ది నాగభూషణం, బండారి కనకయ్య, కోశాధికారిగా రంగు శంకర్, సోషల్ మీడియా అధ్యక్షునిగా చెట్టే అనిల్, ప్రచార కార్యదర్శిగా బండారి నర్సింహులు, కార్యవర్గ సభ్యులుగా బొప్పనపల్లి బాలేషా, బండారి రాజయ్య, బండారి చంద్రయ్య, మేక కుమార్, బొప్పనపల్లి బాబు, లు ఎన్నికయ్యారు.

## శివాలయ ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవం కు పాల్గొన్న మార్కెట్ చైర్మన్

తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:-

తిరుమలగిరి మండలం వెలిశాల గ్రామంలో నూతన నవగ్రహ ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవం, నూతన శివాలయ ప్రారంభోత్సవ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్సోజు చామంతి నరేష్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించినరు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, ఆలయ నిర్మాణ దాతలు బైరెడ్డి వీరారెడ్డి, మాజీ సర్పంచ్ బైరెడ్డి సోమిరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ధూపాటి మల్లయ్య, మార్కెట్ డైరెక్టర్ చెరుకు వేణుగోపాలరావు, గ్రామ శాఖ అధ్యక్షులు దుపాటి అశోక్, మాజీ సర్పంచ్ ఎల్లంల యాకయ్య, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు ఎల్లంల యాకయ్య, కుంభం వంశీ, ఏపురి యాకన్న, సకినాల యాకేష్, ఎల్లముల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ విజయానికి కృషి చేసిన వారికే పదవులు

## టిపిసిసి పరిశీలకుడు పులి అనిల్ కుమార్, జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి



**అడ్డగూడూరు, అక్షిత ప్రతినిధి :**

కాంగ్రెస్ విజయానికి కృషి చేసిన వారికే పదవులు వస్తాయని టి పి సి సి పరిశీలకుడు పులి అనిల్ కుమార్, యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవ్ రెడ్డి అన్నారు. గురువారం అడ్డగూడూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కష్టపడ్డ వారికే పదవులు దక్కుతాయని టీపీసీసీ పరిశీలకులు మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా అడ్డగూడూరు మండల అధ్యక్షునిగా నిమ్మన గోటి జోజి, వల్లంబట్ల రవీందర్, రాచకొండ రమేష్, బోడ యాదగిరి, కడారి రమేష్, విష్ణువర్ధన్ దరఖాస్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ నిరంజన్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, టి పి సి సి రాష్ట్ర నాయకులు ఇటికాల చిరంజీవి, చిత్తలూరు సోమన్న, బాలెంల విద్యాసాగర్, గుండిగ జోసఫ్, మందుల సోమన్న వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు సమస్యల పరిష్కారానికి టోల్ ఫ్రీ 18004253424 కు కాల్ చేయండి : కలెక్టర్ డాక్టర్ సత్య శారద




**వరంగల్,అక్షిత బ్యూరో:**

వరంగల్ జిల్లాలో ధాన్యం కోనుగొలు చేసే సమయంలో ఉత్పన్నమయ్యే సమస్యల పరిష్కారానికి కాల్ సెంటర్ ను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఒక ప్రకటనలో తెలిపారు. ధాన్యం కొనుగొలు ప్రక్రియ, ధాన్యం సేకరణ, రవాణా, మద్దతు ధర, సమాచారం కోసం, ఇతర ఫిర్యాదులు, ఇబ్బందుల పరిష్కారానికి రైతులు తమ సమస్యలను టోల్ ఫ్రీ నెం.18004253424 నెంబర్ కు ఫోన్ చేయవచ్చని తెలిపారు. దాన్యం కొనుగోలు ప్రక్రియ, రవాణా వంటి అంశాల్లో సమస్య ఉత్పన్నమైతే వెంటనే ఫిర్యాదు చేయాలని కలెక్టర్ తెలిపారు.రైతులు ఈ కాల్ సెంటర్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

# ఆర్ఎంపీలకు చట్టబద్ధత కల్పించే విషయం మంత్రి పొంగులేటి దృష్టికి తీసుకెళ్తా

## -తుంబూరి దయాకర్ రెడ్డి
## -ఘనంగా తెలంగాణ మైనారిటి గ్రామీణ వైద్యుల సంఘం 11వ మహాసభ

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

గ్రామీణ క్షేత్రాలలో వైద్యం చేసే ఆర్ఎంపి లకు ప్రభుత్వం చట్టబద్ధత కల్పించే విషయం మంత్రి పొంగులేటి దృష్టికి తీసుకెళ్తానని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్చార్జి తుంబూరి దయాకర్ రెడ్డి అన్నారు. గురువారం ఖమ్మం టిటిడిసి భవనంలో తెలంగాణ మైనారిటి గ్రామీణ వైద్యుల సంఘం 11వ మహాసభ సంఘం జిల్లా అధ్యక్షుడు షేక్ హసన్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన దయాకర్ రెడ్డి మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గ్రామీణ వైద్యుల గుర్తింపుకు చట్టబద్ధతకు కృషి చేశారని కొనియాడారు. ఆయన హయంలో ఆర్ఎంపీలకు వృత్తిపర శిక్షణ కల్పించడంతో పాటు వారికి సర్టిఫికెట్ల ను కూడా జారీ చేశారని తెలిపారు.గత కొన్ని సంవత్సరాలుగా ఈ ప్రక్రియ ఆగిపోయిన కారణంగా ఆర్ఎంపీలకు తీవ్రమైన నష్టాన్ని , సమస్యలను కలగజేసింది అని పేర్కొన్నారు. శిక్షణ ఆధారంగా లేకుంటే అనుభవపరంగా ఆర్ఎంపీలకు ఏ విధంగా చట్టబద్ధత కల్పిస్తారో ? తెలియదు గానీ ఆర్ఎంపీలకు మాత్రం తప్పనిసరిగా వృత్తిపర రక్షణకు చట్టబద్ధత అవసరమన్నారు.భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు ఎదురైనా వాటిని చట్టబద్ధత తో ఎదుర్కోవచ్చని తెలిపారు. ఇంజక్షన్లు మాత్రలు ఎవరో తయారు చేస్తే వాటిని ఆర్ఎంపీలు ఇస్తే ఒకవేళ జరిగే ప్రమాదంలో ఆర్ఎంపీలకు బాధ్యులు చేయడం సమంజసం కాదన్నారు. ఆర్ఎంపీలు సమిష్టిగా తమ సమస్యల పై ఉద్యమాలు చేయాలని అందుకు తమ వంతు సహాయ సహకారాలు ఉంటాయని స్పష్టం చేశారు. ఆర్ఎంపీలు చాలా కాలం నుండి కోరుతున్న సంఘం కార్యాలయం ఏర్పాటు పనిని త్వరలో పూర్తయ్యేటట్టు సహకారం చేస్తామన్నారు. ఆర్ఎంపి లకు వీటితోపాటు ఇంకా చాలా సమస్యలు ఉన్నాయని వాటిని కూడా ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.ప్రముఖ సామాజిక వేత్త స్పర్శ భాస్కర్ రాజ్యాంగ పరిరక్షణ వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ లు ప్రసంగిస్తూ గ్రామీణ ప్రాంతాలలో వైద్యం చేసే ఆర్ఎంపీల సమస్యల సాధనకు తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని పేర్కొన్నారు. తొలుత పహల్గాం ఘటనలో మృతి చెందిన అమాయక పర్యాటకులకు మురళి నాయక్ కు సంతాపం ప్రకటిస్తూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ మహాసభలో జిల్లా గౌరవ అధ్యక్షులు షేక్ హసన్ (నేరడ ) వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ నజిరుద్దీన్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ జానీమియా జిల్లా కోశాధికారి షేక్ బాబు సాహెబ్ లు ప్రసంగాలు చేయగా నాయకులు షేక్ ఖాసిం షేక్ చాంద్ పాషా షేక్ ఆషా షేక్ మొహమ్మద్ సాహెబ్ షేక్ అమీర్ షేక్ జానీ ( శ్రీరామ్ గిరి )షేక్ జానీమియా ( మధిర)షేక్ రంజాన్ పాషా( పాలేరు )షేక్ మౌలానా (భద్రాచలం ) షేక్ అఖిల్ అహ్మద్ (ఇల్లందు) షేక్ పాషా ( ఇల్లందు ) షేక్. అజిముద్దీన్ ( పాల్వంచ ) షేక్ మన్సూర్ అలీ షేక్ నబి షేక్ రబ్బాని షేక్ అలీ ఎండి మహిముద్ (గుండాల ) షేక్ అహ్మద్ పాషా షేక్ వలి (సత్తుపల్లి )షేక్ నభి షేక్ బాజీ షేక్ ఇమామ్ షేక్ బషీర్ అఖిల్ సలాం సిరాజుద్దీన్ ఎండి యాకుబ అలీ మౌలానా ఖాన్ షేక్ గౌస్ పాషా షేక్ సుభాని షేక్ గౌస్ షేక్ నాగుల్ మీరా షేక్ సైదా నాగుల్ మీరా సుల్తాన్ బాబా సర్దార్ బహదూర్ ఖాన్ బాజీ ముజిబుల్ రెహమాన్ వలి రెహమాన్ జానీ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.





# శివాలయ ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవం కు పాల్గొన్న మార్కెట్ చైర్మన్

## వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఎల్సోజు చామంతి నరేష్

**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:-**

తిరుమలగిరి మండలం వెలిశాల గ్రామంలో నూతన నవగ్రహ ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవం, నూతన శివాలయ ప్రారంభోత్సవ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్సోజు చామంతి నరేష్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించినరు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, ఆలయ నిర్మాణ దాతలు బైరెడ్డి వీరారెడ్డి, మాజీ సర్పంచ్ బైరెడ్డి సోమిరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ధూపాటి మల్లయ్య, మార్కెట్ డైరెక్టర్ చెరుకు వేణుగోపాల రావు, గ్రామ శాఖ అధ్యక్షులు దుపాటి అశోక్, మాజీ సర్పంచ్ ఎల్లంల యాకయ్య,



యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు ఎల్లంల యాకయ్య, కుంభం వంశీ, ఏపురి యాకన్న, సకినాల యాకేష్, ఎల్లముల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.



**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

రాజీవ్ యువ వికాస పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ ఈనెల 25 కల్లా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ, ఎస్సీ కార్పొరేషన్, బీసీ కార్పొరేషన్, మైనార్టీ కార్పొరేషన్, మండల అభివృద్ధి అధికారులతో రాజీవ్ యువ వికాసం పథకంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ మాట్లాడుతూ పరిశీలించి పూర్తి చేయాలని కేటగిరి వైజ్ గా రిజర్వేషన్ నిష్పత్తిని అనుసరించి జూన్ 25 వరకు మండల స్థాయి కమిటీలతో ఎంపిక పూర్తి చేసి జిల్లా స్థాయికి లబ్ధిదారుల జాబితాను అందజేయాలని కలెక్టర్ తెలిపారు. బ్యాంకు లింకేజీ ఉన్న దరఖాస్తులు అర్హులైన జాబితాను కూడా పూర్తిచేసి జూన్- 2 నాటికి లబ్ధిదారుల కు మంజూరు ఉత్తర్వులు ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ఇందుగాను పూర్తి స్థాయిలో అధికారులు ఎంపిక ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఇడి ఎస్ సి కార్పొరేషన్ శ్రీనివాస్ నాయక్, పశుసంవర్ధక అధికారి శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, ఎల్డీఎం బాపూజీ, డిప్యూటీ సీఈఓ శిరీష, మెప్మా పీడీ రేణుక, మత్స్యశాఖ అధికారి నాగయ్య, డి డబ్ల్యు ఓ నరసింహారావు, డిటిడిఓ శంకర్, డీఎండబ్ల్యూఓ జగదీష్ రెడ్డి,యస్సిఅబివ్రద్ది అధికారి దయానందరాణి, సర్వే అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఎంవిఐ ఏ ఆదిత్య,ఆడిట్అధికారి శ్యామ్ సుందర్ ప్రసాద్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల శిక్షణ శిబిరాన్ని పరిశీలించిన జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి



**దుబ్బాక అక్షిత ప్రతినిధి:**

రాయిపోల్ ఉన్నంత పాఠశాల లో నిర్వహిస్తున్న ఐదు రోజుల వృత్యంతర ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమాన్ని గురువారం జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడవ రోజు వివిధ అంశాల పట్ల పలు సూచనలు చేస్తూ గతము లో జరిగిన శిక్షణ కార్యక్రమలకు ఇప్పుడు జరుగుతున్న శిక్షణ కార్యక్రమాల మధ్య తేడాను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత విద్యార్థుల సామర్థ్యలకు అనుగుణంగా విద్య బోధన అప్డేట్ వెర్షన్ లో అందించాలని ఉద్దేశ్యం తో ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తున్నామని వివరించారు. పాఠశాలల్లో ఈ విద్య సంవత్సరము విద్యార్థుల సంఖ్య పెంచాలని సూచించారు. శిక్షణ కార్యక్రమంలో అందరు ఉపాధ్యాయులు పాల్గొనడం సంతోషం అని సంతృప్తి వ్యక్తపరిచారు. అనంతరం మండల విద్యాధికారి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతు శిక్షణ కార్యక్రమము లో రిసోర్స్ పర్సన్లు చెప్పే సబ్జెక్టు వారి అంశాలను చక్కగా పాఠశాల స్థాయిలో అమలు అయ్యేవిధంగా చూడాలని ప్రధానోపాధ్యాయుల దరికి తెలియపరిచారు. ఈ కార్యక్రవ ుములో మండల ఉపాధ్యాయులు, సిఆర్పిలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ పాద యాత్ర..



**శేరీలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ నేతృత్వంలో చందానగర్ డివిజన్లో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ భారీ పాదయాత్రలో మియాపూర్ కి చెందిన యలమంచి ఉదయ్ కిరణ్ వారి బృందం పాల్గొన్నారు. ఈ శక్తివంతమైన కార్యక్రమం రాజ్యాంగాన్ని కాపాడేందుకు, మహాత్మా గాంధీ మరియు డా. బి.ఆర్.అంబేద్కర్ స్ఫూర్తిదాయకమైన వారసత్వాన్ని గౌరవించేందుకు కాంగ్రెస్ పార్టీ చేపట్టిన దేశవ్యాప్తంగా జరుగుతున్న ఉద్యమంలో భాగం.న్యాయం, సమానత్వం మరియు స్వేచ్ఛ సందేశాన్ని వ్యాప్తి చేయడానికి శేరీలింగంపల్లి వ్యాప్తంగా ఉన్న నాయకులు గొప్ప ఐక్యతను ప్రదర్శించారు. ఈ మహా కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నాయకులుశేరీలింగంపల్లి నియోజకవర్గ కోఆర్డినేటర్ రఘునందన్ రెడ్డి , మైనారిటీ విభాగం రంగా రెడ్డి జిల్లా వైస్ చైర్మన్ అయాజ్ అహ్మద్ ఖాన్ , టి పి సి సి లేబర్ సెల్ వైస్ ప్రెసిడెంట్ నల్ల సంజీవరెడ్డి , శేరీలింగంపల్లి మైనారిటీ చైర్మన్ అజీమ్ , మాజీ కౌన్సిలర్ రఘుపతి రెడ్డి , రవీందర్ నియోజకవర్గ నాయకులు గోట్టిముక్కల వెంకటేశ్వరరావు, మహిపాల్ యాదవ్, మిరియాల రాఘవరావు, లక్ష్మీనారాయణ గౌడ్, వీరేందర్ గౌడ్, కథల శేఖర్ రెడ్డి, విరేషం గౌడ్, ఉరిటీ వెంకట్ రావు, డివిజన్ అధ్యక్షులు అలీ, బాష్పక్ యాదగిరి, మరెల శ్రీనివాస్, జిల్లా డిసిసి వైస్ ప్రెసిడెంట్లు విజయ్ భాస్కర్ రెడ్డి మరియు సురేష్ గౌడ్, రంగా రెడ్డి జిల్లా జనరల్ సెక్రటరీ అభిషేక్ గౌడ్, ఏకాంత్ గౌడ్, విక్రమ్, పట్టాదారు శశిధర్, కార్తిక్ గౌడ్, గఫూర్, దోర్నాల రవికుమార్ గౌడ్ , జావీద్, గౌస్, సత్య రెడ్డి, భరత్, రామచందర్, కిట్టు, నందు, గోపాల్ గౌడ్, సంగమేశ్, మునాఫ్ ఖాన్, రాము, రెహ్మాన్ యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రీహరి గౌడ్, నితిన్ గౌడ్, నరేందర్ ముదిరాజ్, దుర్గేష్, సాయి కిషోర్, ప్రవీణ్, నందు, దిలీప్, నర్సింగ్ రావు, సుష్మిత రంగా రెడ్డి జిల్లా డి సి సి వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి కల్పన ఏకాంత్ గౌడ్, శేరీలింగంపల్లి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి చంద్రిక బ్లాక్ అధ్యక్షులు భాగ్యలక్ష్మి, శ్రీదేవి, పార్వతి, లక్ష్మి, జయ, సుష్మిత, కవిత, శాంత, లలిత, దివ్య, అరుణ యాదవ్, కృష్ణ కుమారి, కృష్ణవేణి, లక్ష్మి దేవి, మేరీ, లోకేశ్వరి, నాగలక్ష్మి,యోగేశ్వరి, లీల, జబీనా, సారా ఖాన్, తస్వీర్ బేగం, శ్రీజా రెడ్డి, అనిత, పార్వతి, కృష్ణ వేణి కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.



# ఐకెపి వద్ద కొనుగోలు కేంద్రాల సందర్శన

## - సిద్దిపేట జిల్లా దిశా సభ్యులు రవీందర్ రెడ్డి

దుబ్బాక అక్షిత ప్రతినిధి:

బుధవారం కురిసిన అకాల వర్షాల కారణంగా ఐకెపి కేంద్రాలలో తడిసిన ధాన్యం పరిస్థితి మరియు రైతుల ఆవేదన తెలుసుకోవడానికి గురువారం సిద్దిపేట జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ (దిశ) జిల్లా సభ్యులు బాగన్నగారి రవీందర్ రెడ్డి రాయపోల్ మండల కేంద్రంలోని ఐకెపి కేంద్రాన్ని సందర్శించి అక్కడి అధికారి ఏపీఎం కిషన్ మరియు రైతులను అడిగి పరిస్థితులు తెలుసుకొని గౌరవ ఎంపీ శ్రీ



రఘునందన్ రావు మరియు జిల్లా అధికారులకు ఫోను ద్వారా వివరించి రైతులకు న్యాయం జరిగేలా ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని కోరడం జరిగింది. ఇప్పటికే ఐకేపీలలో ఉన్న ధాన్యాన్ని వీలైనంత తొందరగా రైస్ మిల్లులకు లేదా గోడౌన్లకు తరలించే ఏర్పాట్లు చేయాలని అందుకు అవసరమైన ట్రాన్స్పోర్ట్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని జిల్లా అధికారులను కోరడం జరిగింది. ఐకెపి కేంద్రంలో ఉన్న రైతులతో మరియు హమాలీ సంగం పెద్దలతో మాట్లాడి ఇలాంటి కష్టకాలంలో ఒకరికొకరు సహకరించుకొని అధికారుల సూచనలు పాటిస్తూ వీలైనంత త్వరలో క్లిష్ట పరిస్థితులలో నుంచి బయటపడే మార్గం కోసం కృషి చేయాలని అందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. రైతులకు ఖచ్చితంగ న్యాయం జరిగేలా కృషి చూస్తామని బరోసా కల్పించడ జరిగింది. కార్యక్రమంలో ఐకెపి ఎపిఎం కిషన్ సిసి కిష్టయ్య రైతులు పాల్గొన్నారు.

# శ్రీరామ కళ్యాణ కానుక పంపిణి

**అక్షిత న్యూస్, వేములపల్లి:**

వేములపల్లి మండలం రావుల పెంట గ్రామంలో పేదింటి ఆడ బిడ్డల వివాహాల సందర్భంగా తన వంతు సహాయంగా రావులపెంట తాజా మాజీ ఎంపీటీసీ నంద్యాల శ్రీరామ్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా పంపిణి చేస్తున్నారు. శ్రీరామకళ్యాణ కానుక కార్యక్రమంలో భాగంగా గురువారం గ్రామాని కి చెందిన ఉత్తర్ల బిక్షం-శ్యామలత దంప తుల ఏకైక కుమార్తె విజయ వివాహ సందర్భంగా శ్రీరామన్న కళ్యాణ కానుక కిట్టును బీఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖఅధ్యక్షులుసందనబోయిన చంద్రయ్య, రావులపెంట గ్రామ పంచాయతీ తాజా మాజీ ఉప సర్పంచ్ తర్రీ సైదులు, బీఆర్ ఎస్ సీనియర్ నాయకులు తరి కొప్పుల వెంకటేశ్వర్లు, చీమల వెంకన్న, సంజీవచారి, చెరువు సంఘం చైర్మన్ పసుల రమేష్ ,వైస్ చైర్మన్ యాట సైదులు, మధ్యబోయిన నారాయణ, పల్ల గోవర్ధన్, కత్తుల సైదులు, పొడి శెట్టి సైదులు, రావుల ఎల్లయ్య, చందన బోయిన మట్టయ్య , చిట్యాల శంకర్ ,జిన్న శివారెడ్డి, శీలం జగన్ తో పాటు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మొక్కల పరిరక్షణకు మహిళలు సహకరించాలి

## మున్సిపల్ కమిషనర్ యూసుఫ్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

నాటిన మొక్కల పరిరక్షణకు మహిళలు సహకరించాలని మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్ కోరారు. గురువారం మిర్యాలగూడ మున్సిపాలిటీలో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన అమృత్ 2.0 కార్యక్రమంలో భాగంగా చైతన్యనగర్ లో ఉన్న పందిర్లపల్లి చెరువు వద్ద ఉమెన్స్ ఫర్ ట్రీ అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ యూసఫ్ మాట్లాడుతూ చెరువు కింద ఉన్న సంఘ సభ్యులచే మొక్కలు నాటడం వాటి సంరక్షణ ఆవశ్యత, విధానం గురించి తెలిపారు. చెరువులు కుంటల వద్ద మొక్కలు నాటాలని కోరారు.కార్యక్రమంలో మున్సిపల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకన్న, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, మెప్మా డీఎంసీ శివాజీ, టిఎంసి పి.బక్కయ్య, కమ్యూనిటి ఆర్గనైజర్, రిసోర్స్ పర్సన్లు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ శ్రేణులు....

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

మియాపూర్ లోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం లో రాచమళ్ళ ఓం ప్రకాశ్ గౌడ్, రాచమల్ల కృష్ణ గౌడ్ లు మరియు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బీజేపీ సీనియర్ నాయకులు నాగుల్ గౌడ్ ఆహ్వానం మేరకు బీజేపీ సీనియర్ నాయకులు, మియాపూర్ డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్, మాజీ అధ్యక్షులు మాణిక్ రావు, గుండె గణేష్ ముదిరాజ్, మన్నే సురేష్ ముదిరాజ్, శ్రీను, కొంచె శివరాజ్ ముదిరాజ్ వీరమల్ల ప్రవీణ్ గౌడ్ లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# చిన్న ముత్తయ్య చిత్రపటానికి నివాళులు

**అక్షిత న్యూస్, మాడ్గులపల్లి:**



మాడ్గులపల్లి మండలం తోపుచర్ల గ్రామానికి చెందిన వల్లపుదాసు చిన్న ముత్తయ్య ఇటీవల వడదెబ్బకు గురై మృతి చెందడం జరిగింది. గురువారం తోపుచర్ల గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన చిన్న ముత్తయ్య జ్ఞాపకార్థ ప్రార్ధన కూడిక కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, మాడ్గులపల్లి ఎంపిపి తాజా మాజీ కో అప్షన్ మెంబర్ షేక్ మౌలాలి, గ్రామ శాఖ అధ్యక్షుడు గడ్డం శ్యాంసుందర్ రెడ్డి, చింతమళ్ళ ఆనంద్ కుమార్ తదితరులు చిన్న ముత్తయ్య చిత్రపటానికి పూలువేసినివాళులర్పించారు. అనంతరం మృతుని భార్య వల్లపుదాసు ఎలిశమ్మ, కుమారులు వల్లపుదాసు సుధాకర్, వల్లపుదాసు దయాకర్ లను పరామర్శించారు.మృతుని కుటుంబానికి భీమ్ సోల్జర్స్ ఫౌండేషన్ ఆర్థిక సహాయం మాడ్గులపల్లి మండలం తోపుచర్ల గ్రామానికి చెందిన వల్లపుదాసు చిన్న ముత్తయ్య ఇటీవల వడ దెబ్బతో మృతి చెందిన విషయం విదితమే.మృతుని కుటుం బానికి భీమ్ సోల్జర్స్ ఫౌండేషన్ రూ.5,000 నగదు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భీమ్ సోల్జర్స్ ఫౌండేషన్ సహాయ కార్యదర్శి వల్లపుదాసు శ్రీకాంత్,సభ్యులు వల్లపుదాసు ధనయ్య, దేవయ్య, అశోక్,సోమయ్య, సందీప్, యాదగిరి, సురేందర్, రవి,సందీప్, సత్యం,చంటి, పెద్ద యేసు, నవీన్,పాల్వాయి శ్రీను, మడుగు విజయ్ కుమార్,కందూల సాయి, కిన్నెర శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు.

# నంబాల కేశవరావుది బూటకపు ఎన్‌కౌంటర్

## సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జిచే న్యాయవిచారణ చేపట్టాలి

## ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన

## మధ్య భారతంలో నరమేదాన్ని ఆపివేయాలి

## తక్షణమే శాంతి చర్చలు ప్రారంభించాలి

## తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు పందుల సైదులు

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

సిపిఐ మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ జనరల్ సెక్రెటరీ నంబాల కేశవరావును ఒరిస్సాలో అరెస్ట్ చేసి బూటకపు హత్య చేశారని, వెంటనే ఈ బూటకపు ఎన్కౌంటర్ పై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ చేపట్టాలని తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు పందుల సైదులు,తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా బాధ్యులు సిహెచ్ సుధాకర్ రెడ్డి, సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్ అన్నారు.ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో కేంద్రంలోని పెద్ద గడియారం సెంటర్ లో నల్లజెండాలతో నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బుటకపు హత్యలు చేసి చంపిన 28 మందిలో ఆదివాసీ ప్రజలు, మావోయిస్టు పార్టీ సభ్యులు, నాయకులు ఉన్నారని అన్నారు. చతిస్గఢ్ రాష్ట్రం అబూజ్ మడ్ అడవుల్లో ఇప్పటికే ఆపరేషన్ కగార్ పేరుతో అమాయక ఆదివాసీలను, మావోయిస్టు సానుభూతిపరులను అత్యంత క్రూరంగా హత్య చేశారని అన్నారు. నిన్న సాయంత్రం మావోయిస్టు జాతీయ కార్యదర్శి కేశవరావును నిరాయుదుడిగా పట్టుకొని కాల్చి చంపి ఎన్కౌంటర్ అని కట్టుకథలు అల్లుతున్నారని, ఈ ఘటనపై న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.ఖనిజ సంపదను ఇతర దేశాలకు తరలించడంలో భాగంగా ఆదాని, అంబానీలకు మూకుమ్మడిగా అడవిని కట్టబెడుతున్నారని, అందులో భాగంగానే ఈ నరమేధం జరుగుతుందని పేర్కొన్నారు. ఆపరేషన్ కగార్ పేరుతో నారాయణపూర్, దంతేవాడ, బీజాపూర్, కొండగావ్, జిల్లాలతో పాటు తెలంగాణలో కర్రేగుట్ట తదితర అడవులను జల్లెడ పట్టి ఆదివాసీలను హననం చేయడం అత్యంత దుర్మార్గ చర్య అని అన్నారు. వెంటనే ఆపరేషన్ కగారును విరమించుకోవాలని, ఇప్పటికే మావోయిస్టు పార్టీ చర్చలకు సిద్ధమని ప్రకటించినప్పటికీ శాంతి చర్చలు జరుపకుండా కేంద్ర బలగాలతో ఏకపక్షంగా కాల్పులు జరిపి హత్య చేయడం సరైనది కాదని అన్నారు. స్వదేశీ పౌరులను పట్టుకొని కాల్చి చంపమని ఏ రాజ్యాంగంలో ఉందో ఈ దేశ ప్రధానమంత్రి హెూం మంత్రి స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో బిజెపి మోడీ ప్రభుత్వం పాకిస్తాన్ టెర్రరిస్టులతో చర్చలు జరిపి యుద్ధాన్ని విరమించింది కానీ, స్వదేశంలో పీడిత ప్రజల విముక్తి కోసం పోరాడుతున్న మావోయిస్టులతో చర్చలకు మాత్రం సిద్ధంగా లేదని ఎద్దేవా చేశారు.తక్షణమే వారితో శాంతి చర్చలు జరపాలని, ఆదివాసీల హననాన్ని ఆపాలని, ఇప్పటివరకు జరిగిన బూటకపు ఎన్కౌంటర్లపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్ష, జ్వాల వెంకటేశ్వర్లు, ప్రజాసంఘాల బాధ్యులు గూడూరు జానకిరామ్ రెడ్డి, కోమటిరెడ్డి అనంతరెడ్డి గద్దపాటి సురేందర్ గోలి సైదులు అయితగోని జనార్ధన్ గౌడ్ సిహెచ్ దుర్గయ్య పి వై ఎల్ జిల్లా కార్యదర్శులు , బివి చారి, ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు బొంగరాల నరసింహ, సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

